PRAMUKHANDHRA 28th Year of Publication We carry the news and views of Telugus

28 వ సంవత్సరం

# ప్రముఖాంధ్ర



వ్యవస్థాపకులు
శ్రీ గోటేటి శ్రీ రామారావు

₹.15
అక్టోబర్ 2022

THE ONE AND ONLY TELUGU MAGAZINE CIRCULATED IN USA, UK, CANADA, GERMANY, AUSTRALIA, MAURITIUS, SOUTH AFRICA, UAE, KUWAIT, SINGAPORE, MALAYSIA & ALL OVER INDIA











**The One Stop solution for all your Printing Needs**

# GOTETI GRAPHICS

64 (16), Thambiah Road, West Mambalam, Chennai - 600 033. INDIA

✆ : **098400 48941** E-mail : **gotetigraphics@gmail.com**

***Our print support creates a remarkable value in your business***




# ప్రముఖాంధ్ర

ప్రపంచ తెలుగుల మానస పత్రిక

అక్టోబరు 2022

సంపుటి : 28 (335)




# విజ్ఞానం రంగరింపబడని విద్య ప్రమాదకరం!
## నేటి రాజకీయనాయకులు ఇందుకు మూల్యం చెల్లించాల్సి ఉంటుంది!

బానిసత్వ కాలంలోనే భారతదేశంలో విజ్ఞాన దాయకమైన విద్య గరపడం ఉండేది. దేశ త్యాగుల, రాగులు, విరాగుల చరితమును కొంత మరుగు పరిచినప్పటికినీ, పురాణేతిహాస సారవంతమైన విద్యను గరపడానికి బ్రిటిష్ ప్రభుత్వమెపుడూ అడ్డుచెప్పలేదు.

అలాటిది స్వాతంత్ర్యానన్తరం, ఈ 75 (ఈ ఎడిటోరియల్ రాసేనాటికి 60 ఏళ్ళు) సంవత్సరాల కాలంలోనూ, మన కాంగ్రెస్, కాంగ్రెసేతర ప్రభుత్వాలు వచ్చి, మన విద్యను మనకు గాకుండా చేశారు. నీతి బోధకరమైన పాఠ్యాంశాలు కానీ, త్యాగుల చరితలు కానీ, ఇతిహాసిక పురాణాలను కానీ పాఠ్యాంశాల్లో లేకుండా చేశారు.

యధారాజా తథా ప్రజా అన్నట్టు, తల్లితండ్రు లిరువురూ పిల్లలు కనే యంత్రాలుగా తయారయ్యారు. గానీ, వారికి ఇంటి వద్ద నీతిపరమైన పాఠాలు బోధించే సద్గురువులు లేకపోవడం కూడా ఒక కారణమైంది. ఒకరకంగా వారికే మన ఉనికి చరిత్ర తెలియదేమో, తెలిసిననూ తెలుపని విధానపురుషులేమోననిపిస్తున్నది. శాస్త్రపరంగా (ఇన్ఫర్మేషన్ టెక్నాలజీపరంగా) దేశం ఎంతో అభివృద్ధిని సాధించింది. ఆ నవీన శాస్త్రాధ్యయనంతోబాటు యువతలో పాశ్చాత్య సాంప్రదాయం గూడుకట్టుకున్నది.

సెల్‌ఫోనులు విస్తారంగా పెరగడం, అందు ఛాయా చిత్ర గ్రాహణం, శబ్దవైదుష్య చాతుర్యములు పెరగడం ఒక విధంగా అభినందించదగిన విషయమైనప్పటికినీ వికృత చేష్టలు పెరిగాయ్, ఇరువురు విద్యార్థులు తమకు పాఠాలు బోధించే ఉపాధ్యాయిని స్నాన దృశ్యాలను నగ్నంగా చిత్రీకరించి, బెదరింపుల్ను ఎస్.ఎం.ఎస్ చేసిన కారణంగా 27 సం॥ల ఆ ఉపాధ్యాయిని నూరేండ్లు నిండినట్లు ఆత్మహత్య చేసుకున్నది.

ఇలాగే మరో సంఘటనలో వృద్ధురాలైన తల్లి ఆస్తిని వ్రాయించుకుని, ప్రేమిక దంపతులైన విద్యార్థి విద్యార్థిని దంపతులు ఆ తల్లి దారుణ మరణానికి కారకులయ్యారు. హిందూత్వదేశంలో హిందూ ధర్మాన్ని బోధించడాన్ని నిషేధిస్తూ, పేగు బంధాలు, పెద్దల పట్ల వినయ విధేయతలు లేని యువతను సృష్టిస్తున్న విద్యావిధాన కర్తలైన రాజకీయ నాయకులు తగిన మూల్యం చెల్లించుకొనే రోజులు త్వరలోనే వస్తున్నాయని హెచ్చరిస్తున్నాను.



బుధజన విధేయుడు

**– గోటేటి శ్రీరామారావు**

(సెప్టెంబరు 2007)


Founder Editor : **GOTETI SRI RAMA RAO**, Editor : **GOTETI VENKATESWARA RAO**
Printed, Published & Owned by **G.V.RAO**, Associate Editor
at **GOTETI GRAPHICS**, 16 (64), Thambiah Reddy Road, West Mambalam, Chennai - 33.
Phone : 91-44-24742091, 91-44-23716322, 91-44-24894145 - Tele Fax : 91-44-23716322
**www.pramukhandhra.org/E.mail : pramukhandhra95@gmail.com**
**YEARLY SUBSCRIPTION : RS. 216/- PROMOTERS SUBSCRIPTION : RS. 2116/-**

## ఆధ్యాత్మికతకూ ఆత్మసాక్షాత్కారానికి ప్రతీక

# కార్తీక మాసం!



హిందూ ఆధ్యాత్మిక ధర్మాల్లో ప్రతీ మాసానికీ ఓ ప్రత్యేక విశేషాన్ని చెప్పారు. ఆత్మ సాక్షాత్కారంతో బాటు సంపూర్ణ ఆరోగ్య విధానం, ఆయుర్భాగ్యమూ ఈ ఆధ్యాత్మిక ధర్మనిష్ఠలో ఇమిడి ఉన్నాయ్.

సూర్యుడు పాలపుంత నుంచీ ప్రయాణం చేస్తూ వృశ్చిక రాశిని దాటే సమయం ఈ కార్తీకం.

**'న కార్తీక సమో మాసః న దేవ, కేశవాత్పరమ్**
**నచ వేద సమం శాస్త్రం, సతీర్థం'** అన్నారు.

కార్తీక మాసంతో సమమైన మాసం లేదనీ, అన్ని రోజుల్లోనూ స్నానవ్రతాలను చేస్తూ, విష్ణుస్వరూపుడైన శ్రీకృష్ణుణ్ణి స్మరిస్తూ తరించవచ్చుననీ పెద్దలు చెప్పారు. అంతే కాదు

**'శ్రీకృష్ణ ప్రతి గృహ్ణాతు! శ్రీకృష్ణో వైదదాతిచ**
**శ్రీకృష్ణ ద్వారకోద్వాభ్యామ్! శ్రీకృష్ణాయనమో నమః**

– అని జపిస్తూ, స్నానమాచరించి, పెద్ద ఉసిరికాయమీద దీపం వెలిగించి, కార్తీక పురాణం శ్రవణం చేసిన వారికి శ్రీకృష్ణానుగ్రహంతో బాటు అత్యంత ఫలితం లభిస్తుందనెడిది పురాణ సత్యం. పూర్ణిమ రోజున జ్వాలాతోరణం వెలిగించడమనేది వ్రతపరంగా జరుగుతుంది.

కార్తీకమాసంలోని అన్నిరోజులూ పుణ్యప్రదమైనవి. ముఖ్యంగా సోమవారములు పరమ పవిత్ర దినములు. సూర్యోదయాత్పూర్వమే లేచి చల్లని నీటిలో స్నానం చేసి, మడి వస్త్రం (తడిపి ఆరవేసినదో, పట్టు వస్త్రమో, క్రొత్త వస్త్రమో ధరించి) దేవుని ఎదుట దీపారాధనం చేయాలి. శివుణ్ణి కానీ, విష్ణువును కానీ, సుబ్రహ్మణ్యుణ్ణి కానీ (ముగ్గురినీ అర్చించవచ్చు) అర్చించి, ఏకభుక్తం అనగా రాత్రి ఉపవాసం ఉండటం శ్రేయస్కరం.

సూర్యుడు వృశ్చిక రాశిలోకి ప్రవేశించడం కార్తీకమని చెప్పుకున్నాం. వృశ్చికరాశికి అధిపతి అంగారకుడు – 'అగ్ని' అని అనుకుంటాం. అగ్నిని ఆరాధించుటకే దీపారాధనం చేయాలి. నిత్యమూ సంధ్యా సమయంలో దీపం వెలిగించాలి. దీపం వెలిగించేముందు, ఇంటి ముంగిటా, దొడ్డి ముంగిటా, పూజగదిలోనూ ముగ్గులు పెట్టాలి. అలాగే ఆ ముగ్గులపై దీపాలను వెలిగించాలి. తులసీకోట ఉంటే తులసీ కోటలో దీపం వెలిగించాలి. తులసీ పూజ, గౌరీ పూజలు చేయడం వలన సకల సంపదలూ, సౌభాగ్యాలూ కలుగుతాయ్. సుమంగళీ సౌభాగ్యం నిలుస్తుంది. ఇంటిలోని వారందరూ సుఖసంపదలతో వర్ధిల్లుతారు.

సూర్యోదయానికి ముందు చేసే చన్నీటి స్నానం వలన ఆరోగ్యం నిలుస్తుంది. నువ్వులనూనె రాసుకుని అభ్యంగన స్నానం చేస్తే గ్రహదోషాలు తొలగుతాయ్, ఆరోగ్యవృద్ధీ, ఆయుర్వృద్ధీ సిద్ధిస్తుంది.

కార్తీక శుద్ధ పాడ్యమి రోజున భక్తితో ప్రమిదలు వెలిగించి, ఏకభుక్తం చేసినందున విద్యాప్రాప్తి, విజయసిద్ధి, ధనలాభం కలుగుతుంది. విదియ రోజున భగినీ హస్త భోజనం – అంటే సోదరులు తోబుట్టువుల ఇండ్లకు వెళ్లి భోజనం చేసి కానుకలు యిచ్చి, వచ్చినందువల్ల సోదరికి సౌభాగ్యం, సోదరులకు ఆయుర్వృద్ధి కలుగుతుంది. ఈ మాసంలో వచ్చే ఏకాదశి రోజున క్షీరసాగరశయనుడైన విష్ణుమూర్తి యోగ నిద్రను విడిచిపెడతారనీ, అందువలన ఈ ఏకాదశిని ఉద్థానైక ఏకాదశి అంటారు. ఈ పవిత్రమైన రోజు విష్ణుపూజను చేస్తూ శంఖాన్ని కూడా పూజించడం శ్రేయస్కరం. ఇది ఆత్మ అంతరాత్మలను మేలుకొలిపే పరమ పుణ్యప్రదమైన రోజు.

కార్తీకశుద్ధ ద్వాదశిని క్షీరాబ్ధి ద్వాదశి, కృతయుగంలో దేవదానవులు క్షీరసాగర మదనం చేసిన దివ్యమైన రోజు. ఏకాదశి నాడు పూర్తిగా ఉపవాసం ఉండి, ద్వాదశినాడు సత్పురుషులకు భోజనం పెట్టి, వారి ఆశీర్వచనంతో వ్రత పారాయణం చేసి తాము భుజించే రోజు.

ద్వాదశి రోజున ఉసిరిచెట్టును పూజించి, షడ్రుచుల నివేదనం చేసి, ప్రసాదంగా స్వీకరిస్తే, సర్వ శుభములూ, సర్వ సుఖములూ, సర్వైశ్వర్యములూ లభిస్తాయని పురాణికులు చెబుతారు. క్షీరసాగర మదన సమయంలో ఉద్భవించిన లక్ష్మీదేవిని విష్ణుమూర్తి వరించి వివాహం చేసుకున్నాడు. ఆరోజు 'లక్ష్మీ కళ్యాణం' జరిపి, ముత్తైదువులకు పసుపు కుంకుమలు, పూలు, పండ్లు సమర్పించి వారి దీవెనలందుకోవడం చాలా మంచిది, సుమంగళిత్వం సిద్ధిస్తుంది.

కార్తీక శుద్ధ త్రయోదశి నుంచీ స్వాయంభువ మన్వంతరం ప్రారంభమైంది. చతుర్దశి మహాకార్తికేయుని దీక్ష సావర్ణిక మన్వంతరంగా చెప్పబడింది. కార్తికేయుడు అంటే సుబ్రహ్మణ్యేశ్వరుడని వేల్పులుగా వివరించనవసరం లేదనుకుంటాను. ఆయన్ను ఉపాసన చేస్తే విశిష్ట ఫలితం లభిస్తుంది. ఆరోజున ధాత్రి నారాయణపూజ, తులసీ కళ్యాణం జరుపుతారు. శ్రీదేవి తులసీ రూపంలో, భూదేవి ఉసిరక రూపంలో భూలోకంలో అవతరించడం వలన తులసీ ఉసరికలను అర్చించడం భారత సాంప్రదాయంగా వరలింది.

కార్తీక పౌర్ణమి అత్యంత పుణ్యప్రదమైన రోజు. ఆరోజు జ్వాలాతోరణం, దీపపూజను చేయడం అత్యంత పుణ్యప్రదం. పౌర్ణమి అనంతరం పాడ్యమినాడు భూదానం చేసిన సుశ్లోకుడు, బలిచక్రవర్తిని పూజించడం. కార్తీక బహుళ ఏకాదశి తెల్లవారుఝామున లేచి దీపం పెట్టి, పగలు ఉపవాసం ఉండి, సాయంత్రం పూజను చేసి భోజనం చేయడం కొందరు ఆచారంగా పెట్టుకున్నారు. ఇలా పన్నెండు సంవత్సరాలు అంబరీషుడు ఉపవాసదీక్ష బూని, ఏకాదశినాడు వ్రతసమాప్తి చేసినరోజు. హరిబోధనా ఏకాదశిగా జరుపుకొనే సాంప్రదాయం ఉంది. మొత్తానికి కార్తీక మాసం రోజులన్నీ పవిత్రమైన రోజులే. ●

**ఆశ్వీయుజ, కార్తీకములు రెండూ భక్తి ప్రబోధిత (ప్రపూరిత) మాసాలు. ఆశ్వీయుజం అంతా అమ్మ (అమ్మవారిల) ల అర్చనా మాసాలైతే, కార్తీక మాసం అయ్యల మాసం, శివకేశవ అబేధంగా అర్చింపబడే మాసం. సత్యభామా సమేతుడైన శ్రీ కృష్ణమూర్తి, నరకుడు కొడుకుయని కనికరించకుండా తల్లి చేతనే సంహరింపచేసిన మాసం. ధర్మరక్షణకు తన, పర బేధం లేదని దుష్టశిక్షణా, శిష్టరక్షణా కావించిన మాసములివి. అందుకే పరమ పవిత్రములు.**



# కార్తీక పురాణ పారాయణం...

## మొత్తం 30 రోజులకు, 30 అధ్యాయాలు సూక్ష్మంగా

కార్తీకమాసంను అత్యంత పవిత్రమైన మాసంగా పరిగణిస్తారు...

ఈ మాసంలో ఆచరించే ప్రతీ ఒక్క పనికీ అత్యంత ప్రాశస్త్యం ఉంది, చాలా మంది భక్తులు, ఎన్నో నియమాలను పాటిస్తారు, అభిషేకాలు, అర్చనలు, ఉపవాసాలు, ప్రధానమైనది స్నానం, దీపం, జపం, దానంతోపాటు కార్తీక పురాణ పఠనం లేదా పారాయణం చేస్తారు...

పారాయణం చేసిన దానిలోని మంచిని గ్రహించి నిత్యజీవితంలో అనుష్టించడం, మన పెద్దలు చెప్పిన విషయం, దీనిలో ముఖ్యమైనది కార్తీక పురాణ పారాయణం... మొత్తం 30 రోజులకు, 30 అధ్యాయాలు వుంటాయి...

**ఏ అధ్యాయంలో ఏమి ఉన్నదో ఒకసారి సూక్ష్మంగా తెలుసుకుందాం!!**

**ఒకటవ అధ్యాయం - కార్తీక మాసం మహత్యం...**

**రెండో అధ్యాయం - సోమవార వ్రత మహిమ,**

**మూడో అధ్యాయం - కార్తీక మాస స్నాన మహిమ,**

**నాల్గోవ అధ్యాయం - దీపారాధన మహిమ,**

**ఐదో అధ్యాయం - వనభోజన మహిమ,**

**ఆరోవ అధ్యాయం - దీపదానవిది - మహత్యం,**

**ఏడోవ అధ్యాయం - శివకేశవార్చన విధులు,**

**ఎనిమిదోవ అధ్యాయం - శ్రీహరి నామస్మరణా ధన్యోపాయం,**

**తొమ్మిదోవ అధ్యాయం - విష్ణు పార్శద , యమ దూతల వివాదము,**

**పదో అధ్యాయం - అజామీళుని పూర్వజన్మ వృత్తాంతము,**



**పదకొండవ అధ్యాయం - మంథరుడు - పురాణ మహిమ,**

**పన్నెండవ అధ్యాయం - ద్వాదశి ప్రశంస,**

**పదమూడో అధ్యాయం - కన్యాదాన ఫలము,**

**పద్నాలుగో అధ్యాయం - ఆబోతును అచ్చుబోసి వదలుట (వృషోత్సర్గము),**

**పదిహేనవ అధ్యాయం - దీప ప్రజ్వలనముచే ఎలుక పూర్వజన్మస్మృతితో నరరూపమందుట,**

**పదహారవ అధ్యాయం - స్తంభ దీప ప్రశంస,**

**పదిహేడవ అధ్యాయం - అంగీరసుడు ధనలోభునకు చేసిన తత్త్వోపదేశము,**

**పద్దెనిమదో అధ్యాయం- సత్కర్మానుష్టాన ఫల ప్రభావము,**

**పంతొమ్మిదోవ అధ్యాయము - చతుర్మాస్య వ్రత ప్రభావనిరూపణ,**

**ఇరవైవో అధ్యాయము - పురంజయుడు దురాచారుడగుట,**

**ఇరవైఒకటవ అధ్యాయము - పురంజయుడు కార్తీక ప్రభావము నెరుంగుట,**

**ఇరవై రెండోవ అధ్యాయము - పురంజయుడు కార్తీక పౌర్ణమీ వ్రతము చేయుట,**

**ఇరవై మూడోవ అధ్యాయము - శ్రీరంగక్షేత్రమున పురంజయుడు ముక్తినొందుట,**

**ఇరవై నాల్గోవ అధ్యాయము - అంబరీషుని ద్వాదశీవ్రతము,**

**ఇరవై అయిదో అధ్యాయము - దూర్వాసుడు అంబరీషుని శపించుట,**

**ఇరవై ఆరో అధ్యాయము - దూర్వాసుడు శ్రీహరిని శరణువేడుట - శ్రీహరి హితబోధ,**

**ఇరవై ఏడవ అధ్యాయము - దూర్వాసుడు అంబరీషుని ఆశ్రయించుట,**

**ఇరవై ఎనిమిదవ అధ్యాయం - విష్ణు సుదర్శన చక్ర మహిమ,**

**ఇరవై తొమ్మిదో అధ్యాయం - అంబరీషుడు దుర్వాసుని పూజించుట - ద్వాదశి పారణము,**

**ముప్పైయవ అధ్యాయం-కార్తీకవ్రత మహిమ్నా ఫలశ్రుతి గురించి తెలియజేస్తాయి...**

**టీవీబీసీ**

ప్రతిరోజు ఒక అధ్యాయం చదవడం, స్వామి జపం చేయడం, అధ్యాయంలో చెప్పినవాటిని ఆచరించే ప్రతయ్నం చేయడం జీవన్ముక్తికి అత్యంత సులభమైన మార్గాలు. ●



# అందరం తెలుసుకోవలసిన సందేశాత్మక కథ

ఒక సాధువు నడిచి వెళుతూ అలసటగా ఉంటే ఒక చెట్టు కింద కూర్చున్నాడు.. ఎదురుగా వున్న ఇంట్లోని గృహస్థుడు ఆయన్ని చూసి తమ ఇంట్లోకి వచ్చి కొంచెం సేపు విశ్రాంతి తీసుకోమని కోరాడు.

సాధువుకి మంచి భోజనం పెట్టి, చీకటి పడింది కదా ఈ పూటకి ఇక్కడే వుండమని కోరాడు ఆ ఇంటి యజమాని. మాటల్లో తన కష్టసుఖాలు ముచ్చటిస్తూ, "ఏమిటో నండీ ! సంసారంలో సుఖం లేదండీ.. మీ జీవితమే హాయి!!" అన్నాడు. వెంటనే ఆ సాధువు "అయితే నా వెంట రా! నీకు మోక్ష మార్గం చూపిస్తాను" అన్నాడు.

యజమాని కంగారుపడుతూ,

"అలా ఎలా కుదురుతుంది?? పిల్లలు చిన్నవాళ్ళు.. వాళ్ళను పెంచి పెద్ద చేయాలి కదా !!" అన్నాడు.

సాధువు మాట్లాడలేదు. కొన్ని సంవత్సరాలు గడిచాయి. ఆ సాధువు మరల అదే మార్గంలో వస్తూ ఆ ఇంటిని చూసి ఆగాడు. ఆయన్ని చూసి యజమాని సాదరంగా ఆహ్వానించి, అతిథి మర్యాదలు చేశాడు. మాటలలో సాధువు అన్నాడు,

"పిల్లలు పెద్దవాళ్ల అయ్యారు కదా నా వెంట రా! నీకు మోక్ష మార్గం చూపిస్తాను"..

యజమాని తడబడుతూ "ఇప్పుడే కాదు స్వామీ! పిల్లలు స్థిరపడాలి, వాళ్ళ పెళ్ళిళ్ళు చేయాలి.." అన్నాడు.

ఇంకా కొన్ని సంవత్సరాలు గడిచాయి.

సాధువు మళ్లీ అదే... యజమాని ఆతిథ్యం.. సాధువు అదే మాట.. యజమాని జవాబు కొంచెం విసుగ్గా..

"పిల్లలకి డబ్బు విలువ తెలియదు, అందుకని నేను దాచినంతా ఆ చెట్టు కింద పాతిపెట్టాను.. వీలు చూసుకుని చెబుతాను. ఒక పెద్ద ఇల్లు కట్టాలి.. మీలాగా నాకు ఎలా కుదురుతుంది" అన్నాడు.

ఇంకా కొన్ని సంవత్సరాలు గడిచాయి సాధువు మళ్లీ అదే మార్గంలో వస్తూ ఆ ఇంటి వంక చూడకుండా వెళ్ళి పోతుండగా ఆ యజమాని కొడుకు గమనించి ఆహ్వానించాడు. అతను తమ తండ్రి మరణించాడని చెప్పాడు.. సాధువుకి కొంచెం బాధనిపించింది. ఆతిథ్యం స్వీకరించి బయటికి వచ్చాడు.. చెట్టు కింద ఒక కుక్క కూర్చుని వుంది సాధువు అనుమానంగా దాని వంక చూశాడు..

సందేహంలేదు యజమాని కుక్కగా పుట్టాడు.. అని సాధువు మంత్ర జలం దాని మీద జల్లి, "ఏమిటి నీ పిచ్చి మోహం??? కుక్కగా పుట్టి ఇంటికి కాపలా కాస్తున్నావా?? నా వెంట రా.. నీకు మోక్షమార్గం చూపిస్తాను" అన్నాడు.. యజమాని..

"ఆ మాట మాత్రం వినలేను... ఎందుకంటే నేను డబ్బు ఇక్కడ దాచిన సంగతి పిల్లలకి చెప్పలేదు ఎవరూ దోచుకోకుండా చూడాల్సిన బాధ్యత నాదే కదా" అన్నాడు.

మళ్ళీ కొన్నాళ్ళకి సాధువు ఆ దారిన వస్తూ ఆ ఇంటి వైపు చూశాడు , కుక్క కనపడలేదు పక్కవారిని అడిగితే అది పోయిందని చెప్పారు. అయినా సాధువు అనుమానంగా చుట్టూ చూస్తుంటే చెట్టు కింద ఒక పాము కనిపించింది.. పరీక్షగా చూసాడు ఖచ్చితంగా ఆ యజమాని మళ్ళీ ఆ పాముగా పుట్టిన యజమానిపై మంత్రజలం చల్లి, "ఇంకా ఈ ఇంటిని వదిలి వెళ్ళవా??? ఇకనైనా నాతో రా మోక్షాన్ని మార్గం తెలియజేస్తాను" అన్నాడు.

ఆ యజమాని, "ఆ ఒక్క మాట మాత్రం అనకండి. నా సొమ్ము పిల్లలకి కాకుండా ఇతరులకి దక్కనీయకుండా చూడాలి కదా అన్నాడు దీనంగా.."

సాధువు వెంటనే అతని ఇంట్లోకి వెళ్ళి, అతని కొడుకులతో "మీ నాన్న తను సంపాదించిన సొమ్ము అంతా ఆ చెట్టు కింద దాచిపెట్టాడు. కానీ జాగ్రత్త! అక్కడ పాము ఉంది" అన్నాడు.

అనగానే కొడుకులు ఎగిరి గంతేసి, కర్రలు తీసుకుని బయలుదేరారు. తన కొడుకులే తనను కర్రలతో చావ గొడుతుంటే అతను దీనంగా సాధువు వంక చూశాడు.

కానీ అప్పటికే చాలా ఆలస్యమైంది...

**నీతి: గృహస్థాశ్రమంలో బాధ్యతలు తప్పవు కాని మోహబంధాలు ఎంత గట్టిగా మనం కట్టేసుకోవాలి అనే వివేకం చాలా అవసరం. బంధాలు ముఖ్యమే కానీ మానవ జీవిత లక్ష్యం, పరమార్థం మోక్షమే. దాన్ని చేరే విధంగా మనం జీవనం సాగించాలి.** ●

---

# పండిత ప్రతిభ

ఆహా ఏమి రాశావయ్యా!!!!!

ఏమి స్వామి నీ మహిమ? (అక్షరాంక గద్య)

మల్లికార్జున పండితుడు శ్రీశైల మల్లన్నను అచ్చులు, హల్లులతో ఎలా స్తుతించాడో చూడండి. పాల్కురికి సోమన్న అద్భుతంగా వ్రాశారు.

'అ'ఖిల లోకాధార
'ఆ'నంద పూర
'ఇ'న చంద్ర శిఖి నేత్ర
'ఈ'డితామల గాత్ర
'ఉ'రు లింగ నిజరూప
'ఊ'ర్జితా జలచాప
'?'లిత తాండవకాండ
'ఓ'నికృతా జాండ
'ఏ'కైక వర్యేశ
'ఐ'క్య సౌఖ్యా వేశ
'ఓం' కార దివ్యాంగ
'ఔ'న్నత్య గుణ సంగ
'అం'బికా హృదయేశ
'అః'స్తోక కలనాశ
'క'నద హీనాభరణ
'ఖ'ల జలంధర హరణ
'గ'ల నాయక విధేయ
'ఘ'న భక్తి విజేయ
'జ'శ్చూల కాలధర
'చ'రిత త్రిశూల ధర
'ఛ'ర్మ యాధ్వస్త
'న' గుణ ఘళ ధీర
'ట' త్రయాది విదూర
'ఠ' ప్రభావాకార
'డ'మరుకాది విహార
'ఢ' వ్రాత పరిహార
'ణ' ప్రవాగార
'త'త్త్వ జోనేత
'థ'వి దూర జవ పక్ష
'ద'వన పాలన దీక్ష
'ధ'రణీ ధవోల్లీడ
'నం'ది కేశారూఢ
'ప'ర్వతీశ్వర లింగ
'బ'హుళ భూత విలాస
'భ'క్త హృద్వ నహన
'మం'త్రస్తుతోధార
'య'క్ష రుద్రాకార
'ర'తిరాజ బిన హంస
'ల'లిత గంగోత్తంస
'ళ'మా విదవ్రంశ
'వ'రద శైల విహార
'శ'ర సంభ వాస్ఫార
'ష'ట్త్రింశ తత్త్వగత
'స'కల సురముని వినుత
'హ'రి నేత్ర పదపద్మ- అంశిత భూధరపద్మ
'క్ష'ర రహిత చరిత్ర - అక్షరాంక స్తోత్ర
శ్రీ పర్వత లింగ
నమస్తే నమస్తే నమస్తే.



## వాయులీన విద్యామేటి! వెలలేని గురుభక్తిపరుడు

# అన్నవరపు రామస్వామి

ఆయన్ను రామస్వామి అన్నారుగానీ కృష్ణస్వామి అని ఉంటే పేరొలికంగా ఉండేది. చిన్నతనంలో ఉదయం పొలం పనులకు వెళ్లడం, గేదెలను మేపడం, సంగీతాలాపనంలో కాలక్షేపం చేయడం అదే దినచర్య.

మేటి వాయులీన విద్వాంసుడై, దేశ విదేశాలందు ప్రసిద్ధి గని, అవసాన దశలో ఉన్న తన గురువుకు ఎనలేని సేవ చేయడం గమనిస్తుంటే శ్రీకృష్ణుడు సాందీపుని పట్ల కృతజ్ఞతా భావమే అద్దంలోని ప్రతిబింబంగా కనిపించింది. అందుకే ఆయన్ను కృష్ణునితో పోల్చాను. ఇహ ఆయన జీవితాంశంలోకి వెడదాం!


ఓ అబ్బాయి పద్నాలుగేళ్ల ప్రాయంలో ఏలూరు నుంచి ఆరణాలకు అరటిక్కట్టు కొనుక్కుని రైలెక్కి విజయవాడ వెళ్లాడు. స్టేషనులో దిగగానే టిక్కెట్టు కలెక్టర్ పట్టుకుని, పద్నాలుగేళ్లవాడవు. అరటిక్కట్టు కొనడమేమిటి, జరిమానా కట్టు అన్నాడట. నా దగ్గరిక పదణాలే ఉన్నాయన్నాడట ఆ బాలుడు. ఏ ధైర్యంతో వచ్చావని హుంక రించేసరికి, నేను ఇక్కడ పారుపల్లి రామకృష్ణయ్య గారివద్ద సంగీతం నేర్చుకోవడానికి వచ్చానండీ–యని చెప్పాడట – బేలగా. ఆ టిక్కట్టు కలెక్టర్ కూడా సంగీత ప్రియుడు కావడం. వల్ల అతణ్ణి విడిచిపెట్టి ఆ అబ్బాయి వెళ్లవలసిన చోటికి దారి చూపాడని ఓ పత్రికలో చదివాను. అలా వెళ్లిన ఆ అబ్బాయి పారుపల్లి గోపాలకృష్ణయ్య దంపతుల అభిమానాన్ని సంపాదించి, ఆనాటి గురుకుల సాంప్రదాయానుసారంగా వారింట వద్దనే ఉండి వాయులీనం అభ్యాసం చేశాడు. ఆనాటి విద్యార్థులు వారాలు చేసుకుని చదివేవారు. రామకృష్ణయ్యగారి సిఫార్సుతో రామస్వామిగారికి వారాల భోజనం లభించింది. ఒక్కొక్కప్పుడు రెండు రోజులు భోజనం లభించేది కాదు. అయినా ఆయన గురువుగారికి చెప్పేవారుకాదు. అలా ఆకలికి ఓర్చుకుంటూ సంగీతం మీద ఉన్న ఆసక్తితో శక్తిని పుంజుకుని సంగీతం నేర్చుకున్నారు. వాయు లీనంలో లీనమవుతూ రామస్వామి సుప్రసిద్ధ వాయులీన వాయిద్య నిపుణు లయ్యారు. విజయవాడ ఆకాశవాణి కేంద్రంలో గోపాలం, బాలమురళీకృష్ణ, ఓలేటి వెంకటేశ్వర్లుతో నిలయ విద్వాంసులుగా పనిచేశారు. మంగళంపల్లి బాలమురళీ కృష్ణగారి సంగీత కచ్చేరీల్లో పాల్గొన్నారు. అమెరికా వంటి ఇతర దేశాల్లో కూడా ఆయన సంగీత కచ్చేరీలు చేశారు. ఎంతోమంది శిష్యులను తయారుచేశారు. తన శిష్యులందర్నీ తన కుమారులని చెప్పుకునే సహృదయం ఆయనది. ఎన్నో సత్కారాలు అందుకున్నారు. తన గురువు పారుపల్లి రామకృష్ణయ్య గారి శత జయంత్యుత్సవాన్ని జరిపించారు. విదేశాల్లో కూడా గురువుల వర్ధంతి జరిపారు. ఆయన తొలి గురువు మాగంటి జగన్నాథ చౌదరి చనిపోగా, గురువుగారి కుటుంబాన్ని రామస్వామిగారే ఆదుకున్నారు. ఒకరోజు కాదు ఒక సంవత్సరం కాదు 35 సంవత్సరాలు పాటు ఆ కుటుంబానికి నెల నెలా డబ్బు పంపుతూండేవారు. నా గురువుల అనుగ్రహమే ఈనాటికీ నన్ను సంగీత సాధన చేయనిస్తుందంటారు. అంతేకాదు. ఆయన పెళ్లికి ఆయన గురువు పారుపల్లి వారు కచ్చేరీ చేశారని. చెబుతూ సంతృప్తి పడిపోతుంటారు.

పశ్చిమ గోదావరి జిల్లాలోని ఏలూరు సమీపంలోగల సోమవరప్పాడులో జన్మించిన రామస్వామిగారి కుటుంబమంతా సంగీత విద్వాంసుల కుటుంబమే! తండ్రి అన్న గారలు సంగీత విద్వాంసులు. ఇలా ఓ మారుమూల కుగ్రామంలో పుట్టిన రామస్వామిగారి పేరు ప్రపంచమంతటా విస్తరించింది. అపార గురుభక్తియే తనకు శక్తి నిచ్చిందనే రామస్వామివంటి వారు ఈ నవీన ప్రపంచంలో అరుదు. ●

## హిందూత్వమనేది మతం కాదు – మతంతో ముడి వేయరాదు!

ఆధ్యాత్మిక తత్వంతో ముడివడిందే హిందూత్వం. దీన్నొక మతంగా మలిచి, భారతదేశం నుంచీ తరిమివేయాలని ఆధునిక (వలసవచ్చిన) పౌరులూ, ఓటుకు కరువు వాచిన రాజకీయ నాయకులూ చేస్తున్న కుట్రను చూచి జాలిపడ్తున్నాం. వారి హింసా విధానానికీ, హిందూ పరమైన అహింసాతత్వానికీ ఎన్నో ఆమడల దూరం ఉన్నది. హిందూ సాంప్రదాయమైనా, సింధూ నాగరికతయైనా, సనాతన ధర్మం నుంచీ పుట్టినవే! మనకు కానీ, మనకు సంబంధం లేని 'హిందూ' పదాన్ని మన పరంగా చేసుకున్నాం. మనకున్న 'భారత' పదాన్ని, హితైష విధానాన్ని మనం మరిచి పోతున్నామనడం మన దౌర్భాగ్యానికి ప్రబల నిదర్శనం.

మన ఆధ్యాత్మికతత్వం 'మతం' కాదు. మనం 'హిందూ మతం'గా అభి వర్ణించుకుంటున్న ధర్మం ఒకరిచే స్థాపింపబడినది కాదు. ఇది దైవదత్తమైనది, మానవతను చిగురింపచేసేది. సంఘంలో సమాజంలో న్యూనతా భావాన్ని సడలించి, మాన్యతా భావాన్ని పెంపొందింపచేసేది. ఆంగ్లంలో చెప్పాలంటే "ఇట్ డీల్స్ విత్ లవ్, ఇట్ డీల్ విత్ సోల్, డీల్సు విత్ బ్రెత్, డీల్స్ విత్ కైండ్నెస్, డీల్స్ విత్ లైఫ్" మానవత్వం, ఆత్మప్రాణం, ప్రేమ, దయ, క్షమలతో బ్రతుకు సాంద్రతని పెంచుతూ, అవివేకం, అసత్యం, అహింస, బుద్ధి జాడ్యములను రూపుమాపే సమస్త శక్తులూ సనాతన ధర్మంలో ఉన్నాయి, సనాతన ధర్మ స్వరూపమే. హిందూత్వం. హిందూత్వం ద్వారా హిందూదేశంలోని సమస్త సంపదలనూ అనుభవిస్తూ హైందవ సంస్కృతిని కాలరాయాలనే స్వార్థపరులెందరో ఈ దేశంలో పెరిగి పోతున్నారు. నేనూ నా వాళ్లే తక్క నా ఇరుగు పొరుగులో సమస్త ప్రాణులూ జంతు వృక్ష, పృద్వీజని తమంతా సుఖ జీవనం సాగించాలనే ధ్యాస, అధిక సంఖ్యాకులకు లేకపోవడం ఈనాటి దేశంలోని అస్తవ్యస్త అవస్తలకు కారణమవు తూంది. ఈ అవస్థల్నుంచీ మారాలంటే – ఇప్పుడున్న నాయక శ్రేణి, హైందవ ద్వేషం దృక్పథం మారాలి! సర్వజీవ శ్రేణినీ, ప్రేమించే సౌజన్య సౌభాతృత విరాసిల్లాలి. లేనిచో భరత ఖండము ఖండ ఖండములుగా ముక్కలు ముక్కలుగా విడివడే ప్రమాదం ఉన్నది. ●

భగవంతునికి భక్తునికి
అనుసంధానమైనది


అంబికా దర్బార్‌బత్తి

# బాధనుంచి విముక్తి గావించే శక్తి మంత్రాలు

ఈ చరాచర సృష్టికి మూలం జగన్మాత. ఆవిడ ఆధీనంలో సర్వజగత్తూ ఉన్నది. దుష్టసంహారానికైనా, శిష్టరక్షణకైనా ఆమెయే అధిదేవతా స్వరూపిణి. బ్రహ్మవిష్ణు మహేశ్వరులు సహితమూ ఆ శక్తి వీక్షణ పర్యవేక్షణలోనే మసులుతూంటారు. ఆగ్రహానుగ్రహశక్తి ఆవిడకే ఉందని, ఆశ్వీయుజ మాసంలో 'అమ్మ' వివిధ నామ రూపాల ద్వారా గ్రహించాం.



రోగాది ఈతి బాధలను ఆ 'అమ్మ' ఎలా తన చల్లని చూపులతో అను గ్రహిస్తుందీ అనే విషయం ఈ క్రింది శ్లోకానుష్టానముల ద్వారా తెలుసుకుందాం! నిరతమూ ఆరోగ్యంగా ఉంటూ అమ్మ అనుగ్రహం తమపై ప్రసరింప చేయాలనుకునేవారు, దినమునకూ 108 పర్యాయములు, వీలైనంతకాలం ఈ మంత్రం చదువుకోవాలట.

**దేహిసౌభాగ్య మారోగ్యం। దేహియే పరమం సుఖం**
**రూపందేహి, జయందేహి యశోదేహిషీజహి!**

ఆరోగ్యం కుదుటపడిన తరువాత తిరిగి అనారోగ్యం వాత పడకుండా, ఈ శ్లోకం జాగరూకత కోసం చదవవచ్చు!

**కరోతిసానః శుభహేతురీశ్వరీ ।**
**శుభాని భద్రాణ్యభి హస్తు చాపదం**

– మనిషి జీవితమన్న తరువాత, ఆపదలు రావడం సహజం. మనిషికి రాకుండా కష్టాలు ప్రానుకురావు వస్తాయా – అంటారు. రోజుకు 108 పర్యాయములు కష్టాలు తీరేవరకూ ఈ మంత్రం పఠిస్తే, కష్టాలు నివారణమవుతాయంటారు.

**శరణాగత దీనారం పవిత్రాణ పరాయణే**
**సర్వస్యార్తి హరేదేవి నారాయణీ నమో స్తుతే**

– ఎంతగా ప్రేమించి పెండ్లి చేసుకున్నా, కుటుంబంలో ఎంతటి అన్యోన్య బంధుత్వమున్నా, పొరపొచ్చాలు రాకుండా పోవు. వివాదాలు, కొట్లాటలూ, వస్తూనే ఉంటాయ్. అప్పుడీ మంత్రాన్ని 108 పర్యాయములు చొప్పున చదవండి.

**ధాం ధీం ధూం ధూర్జటీ**
**పత్నీబాం క్రూం కాళికాదేవీ**
**శాం శీం శూం మే శుభం కురు!**

– అనేకమంది ఇతరులతో, హితులతో, స్నేహితులతో, ఆఫీసులో, ఇంటివాళ్లతో గొడవలు పడ్తుంటారు. దుర్గా దేవిగానీ, కాళీదేవి ఫోటోగాని పెట్టుకుని, ఆ ఫోటోపై ఎర్రపూలు అలంకరించి, అగరత్తు వెలిగించి, 108 పర్యాయములు 21 రోజులు దిగువ మంత్రం పఠించండీ.

**సర్వబాధవినిర్ముక్తో ధనధాన్య సుతాన్విత**
**మనుషోకృతే ప్రసాదేన భవిష్యతి న సంశయః**

– అభివృద్ధి, అభ్యున్నతి, కీర్తిప్రతిష్ఠలు, పదవోన్నతి, పేరు ప్రఖ్యాతులు, సిరిసంపదల అభివృద్ధి, జయం కోరేవారు పైరీతిగానే దేవీ ఫోటో ముందు 108 సార్లు ఈ క్రింది విధంగా పఠించాలి.

**ఓం ఐం హ్రీం క్లీం చాముండీయై నమః**
**ఓం గ్రౌం క్రూం క్లీం జూం సగః జ్వాలయ**
**జ్వాలయ జ్వయజ్వలహంసం లంసం ఘటేస్వాః**


## ప్రముఖాంధ్ర అభిమానులకు ఆహ్వానం, అభ్యర్థన!

ప్రముఖాంధ్ర గత 28 సంవత్సరాలుగా నిరాటంకంగా వస్తూనే వుంది. ఎందరో అభిమానులు ఏ పరిమాణంలో సహాయం అందించాలని ఫోన్లు చేస్తున్నారు? 'వేలు'గా ఇవ్వ అవకాశం లేని అభిమానులున్నామంటున్నారు.

అలాటి మహోదయులకు, మహా హృదయులకూ పరిమితి లేదు, పరిధి లేదు. మీ శక్తికి తగినట్లు, మీ మనసుకు తోచినట్లు సహాయ సహకారము లందచేయండి! ప్రతా ఒక్క నీటిబొట్టూ కూడితేనే ప్రవాహమవుతుందీ, జీవనదీ అవుతూంది. చేరిన ప్రతీ నీటిబొట్టునూ దాచుకొని సాగరం తిరిగి మేఘమై, మేఘం వర్షమై చినుకు చినుకుగా భువినెలా సస్యశ్యామల కోమలం చేస్తూ పంటలను పండిస్తూందో – మేమూ అలానే మీ ప్రతీ 'రూక'నూ ప్రముఖాంధ్రుల భాషా సేవకే వినియోగిస్తాం. 'ప్రముఖాంధ్ర'ను పంట పొలంగా చేసి, తెలుగు అక్షర విత్తులను పండిస్తాం. ఇదే మా వినతి! ఇదే మా అభ్యర్థన. ఇదే మా హృదయపూర్వక ఆహ్వానం. పోస్టు ద్వారా ఉత్తరాలు వ్రాసి ఉన్న డబ్బులను కూడా హరింపచేయలేం. గ్రహించండి.

**రూ. 1001, 2001, 5001, 10,001, 25,001, 50,001 మీ ఇష్టం ఎంతైనా**

ప్రముఖాంధ్ర బ్యాంక్ వివరాలు :

| | | |
|---|---|---|
| Account Name | : | PRAMUKHANDHRA |
| Account No | : | 20011102592 |
| Bank | : | BANK OF MAHARASTRA, T.NAGAR |
| IFSC Code | : | MAHB 0000450 |

**ప్రముఖాంధ్ర**
64, తంబయ్యారెడ్డి వీధి, వెస్ట్‌మాంబళం, చెన్నై – 33.
మొబైల్ : 98400 48941



# కొమరం భీమ్

## (ఆశ్వీయుజ శుద్ధ పౌర్ణమి)

కొమరం భీమ్ జన గోండు తెగకు చెందిన వీరుడు. గిరిజనోద్యమ నాయకుడు, అదిలాబాద్ జిల్లాకు చెందిన పశువుల కాపర్లపై విధించిన సుజానికి వ్యతిరేకంగా ఉద్యమించి వీరమరణం పొందాడు. ఇతను కొమురం చిన్నూమ్ సోంబాయి దంపతులకు 1900 సంవత్సరంలో ఆదిలాబాద్ జిల్లా, ఆసిఫాబాద్ తాలూకాలోని సంకేపల్లి గ్రామంలో జన్మించాడు. ఈ మహావీరుడు తెలంగాణ కావడం, ప్రతి తెలంగాణీయుడు గర్వించే విషయం. పదిహేడేళ్ళ వయసులో అటవీశాఖ సిబ్బంది జరిపిన దాడిలో తండ్రి మరణించగా కుటుంబం కరీమద ప్రాంతంలోని సర్దాపూర్‌కు వలస వెళ్లింది. స్వాతంత్ర్యానికి పూర్వం 1935లో రాష్ట్రంలో నైజాం ప్రభుత్వం నిరంకుశత్వ పాశవిక పాలనలో అడవి తల్లిని నమ్ముకుని, నీతినిజాయితీతో జీవిస్తున్న అమాయకులైన గిరిజనులపై అటవీ, రెవెన్యూ శాఖల దౌర్జన్యంతో పాటు దోపిడి దారులు... దోచుకుంటుండగా, నాటి ఆంక్షలను ఎదిరించి గిరిజనులను చైతన్యపరిచి నైజాం పాలనను ఎదిరించి పోరాడిన వీరుడు కొమురంభీం అన్ని వర్గాల చేత అణగదొక్కబడుతూ, దోపిడీ, దౌర్జన్యాలకు గురవుతున్న సాటి గిరిజనులకు భూమి, భుక్తి, విముక్తి కోసం పాలకులతో పోరాడి, పోరాట స్ఫూర్తిని ముందు తరాల వారికి అందించి మహా మనిషిగా నిలిచిన గిరిజనుల ఆరాధ్య దైవం కొమరంభీం సాటి గిరిజనుల కోసం పాలకులతో పోరాటం చేసిన ఆదివాసి తెగల గిరిజనులలో బీల ఆద్యునిగా పేర్కొనవచ్చు. అటవీ భూములను నైజాం ప్రభుత్వం భూస్వాములకు పట్టాలు చేస్తున్న క్రమంలో చేతికి వచ్చిన పంటను తన్నుకుపోతున్న గిరిజనేతర సిద్దికలను హతమార్చిన కొమరంభీం అక్కడి నుంచి పారిపోయారు. బల్లార్ష దాందాలలో కూలి పని చేసుకుంటూనే చదవడం, రాయడం నేర్చుకుంటూ రాజకీయాలు ముఖ్యంగా గిరిజనుల తిరుగుబాటు గురించి బాబీబరి కేంద్రంగా 12 గ్రామాలను పొందుపరిచి గిరిజనులపై దౌర్జన్యాలను ఎదుర్కొంటూ వచ్చాడు. అటు అటవీ శాఖ దౌర్జన్యాలకు తోడు అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర చెల్లించకుండా దోపిడీలు కొనసాగిస్తున్న దోపిడీ వ్యాపారులపై కొమురంభీం నిప్పులు కురిపించాడు. ఈ దశలో పోరాటం ఒక్కడి వల్ల కాదని గిరిజనులందరిని సంఘటిత పరిచి వారికి జరుగుతున్న అన్యాయాలను, మోసాలను వివరించారు. గోండులను సమీకరించి భూమి పోరాటాలను గురించి ఎప్పటికప్పుడు బోధించసాగారు. ఆయన అవిరామంగా చేసిన కృషి, ప్రయత్నాలు ఫలించాయి. గిరిజను లందరు వాస్తవాలు తెలుసుకుని కొమురంభీం నాయకత్వాన్ని బలపరిచారు. భీం నాయకత్వంలో గిరిజనులు అప్పటి ఆసిఫాబాద్ కలెక్టర్ను కలిసి తమకు జరుగుతున్న అన్యాయాలను వివరిస్తూ ఒక నివేదిక సమర్పించారు. నిజాం నవాబు పశువుల కాపర్లపై విధించిన సుంకానికి వ్యతిరేకంగా గిరిజనులను ఒక్కతాటిపై నడిపించి ఉద్యమించాడు.

"జల్ జంగల్ జమీన్" పేరుతో గిరిజన హక్కుల కోసం నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసాడు. అయినా నిజాం ప్రభుత్వం గిరిజనుల సమస్యలు పరిష్కరించక పోగా చర్చల పేరుతో కొమరం భీంను వేదింపులకు గురి చేసింది. చివరికి జోడేఘాట్ కేంద్రంగా చేసుకుని గోండుల హక్కుల సాధన కోసం ఉద్యమం మరింత తీవ్రం చేశారు కొమరంభీం. అక్కడికి చేరుకునే పోలీసు, అటవీ శాఖ అధికారులను బంధించి సవాల్ విసిరారు. ఈ దశలో జోడిఘాట్కు వెళ్లడానికి ప్రభుత్వాధి కారులు భయపడటంతో పరిస్థితి క్షీణిస్తోందని ప్రభుత్వం పలు విధాలుగా ఆలోచించి ఉద్యమ నాయకుడు కొమరంభీంను వదిలించు కోవాలని కుట్ర పన్నింది. కుట్రలో భాగంగానే పెద్ద ఎత్తున పోలీసు బలగాలను దింపింది.. జోడేఘాట్‌నుంచి పోలీసు బలగాలను తిప్పి కొట్టడానికి కొమరంభీం వీరోచితంగా పోరాడారు.

ఆసిఫాబాద్ పరిసర ప్రాంతాలు మరియు జోడిమాట్ గుట్టలు కేంద్రంగా నిజాం నవాబు పై గెరిల్లా పోరాటాన్ని కొనసాగించాడు. కుర్దు పటేల్ అనే నమ్మక ద్రోహి ఇచ్చిన సమాచారంతో నిజాం సైన్యం 1940 సెప్టెంబర్ 1 న జోడేఘాట్ అడవుల్లోని కొమరం భీమ్ స్థావరాన్ని ముట్టడించి భీమ్ ని హతమార్చాయి. అది గిరిజనులు పవిత్రంగా భావించే ఆశ్వీయుజ శుద్ధ పౌర్ణమి కావడంతో అప్పటి నుండి ఆశ్వీజ మాస పౌర్ణమి నాడు తోడి మాట్లో గిరిజనులు భీం సంస్మరణ సభలను వర్ధంతిని జరుపుకొంటూ వస్తున్నారు. హక్కుల సాధన కోసం కొమరం భీం గిరిజనులకు పోరాటం నేర్పించి తాను తనువు చాలించారు. ప్రభుత్వ యంత్రాంగం జోడేఘాట్లో భీం వర్ధంతికి హాజరువుతూ గిరిజనుల సమస్యలను పరిష్కరించడం జరుగుతోంది. ఒక దశలో అప్పటి పీపుల్స్ వార్ దళాల ఆధ్వర్యంలో భీం వర్ధంతి నిర్వహించడం జరిగింది. భీం నేర్పించిన పోరాటాలతోనే నేడు జిల్లాలో ఆదిమ గిరిజనులు తమ హక్కుల కోసం నడుం బిగించి పోరాటాలు సాగిస్తున్నారు.

– వల్లూరి పవన్ కుమార్

SRI RAJARAJESWARI JEWELLERY

The Oldest Jewellery Shop in Pondy Bazaar

81, Pondy Bazar, T. Nagar, Chennai - 600 017.

Phones : 28152387, 28154653

*The Purest Treasurer Mortal Times Afford is Spotless Reputation*



# ప్రణవ మంత్రమైన ప్రయాగ తీర్థ రాజా త్రివేణీ సంగమం

నదులలో శ్రేష్టమైనది గంగ, స్థలాల్లో శ్రేష్టమైనది కాశీ, పుణ్యతీర్థాలలో అత్యంత శ్రేష్టమైనది ప్రయాగ! శివుడు తన జడలో ధరించిన గంగ, కన్నయ్య క్రీడావినోదాలు సాగించిన యుమున, బ్రహ్మకు ప్రీతికరమైన సరస్వతి అనే శ్రేష్టమైన మూడునదులూ సంగమించే మహోన్నతమైన తీర్థం ప్రయాగ అనే త్రివేణీ సంగమం. వేణి అంటే నది. మూడు నదులు సంగమించడం వల్ల త్రివేణీ సంగమం!

ఈ సంగమం గొప్పదనాన్ని తెలుసుకున్న మునులంతా దీనిని 'తీర్థ రాజం' అని కీర్తించారు.

కైలాసం కంటే కాశీ నగరం శివుడికి అత్యంత ప్రీతికరమని బ్రహ్మదేవుడు తెలుసుకున్నాడు. ఆ దేవుని స్తుతిస్తూ ఐదు చోట్ల యాగాలు నిర్వహించాడు.

కురుక్షేత్రం, గయాశిర, ప్రజా, పుష్కరం అనే నాలుగు చోట్ల కంటే, మధ్యన ఏర్పాటైన యాగ గుండమైన ప్రయాగ ప్రత్యేకమైనది. (ప్ర పెద్ద, యాగ, యాగం) తర్వాతికాలంలో ప్రయాగగా మారింది.

ఇక్కడ యుమున నదీ పచ్చటి రంగులో పడమటి నుండి తూర్పు దిశగా ప్రవహిస్తోంది. గంగానది పాలనురగలాంటి తెలుపు రంగులో వాయవ్యదిశనుండి ఆగ్నేయ దిశగా ప్రవహిస్తోంది. రెండు నదులు కలిసే చోట ఈ రెండు రంగులతో కనిపిస్తాయి, కంటికి తెలిసేది ఈ రెండు నదులే. ఇక సరస్వతి నదీ ఎక్కడ? సరస్వతి నదీ ఇక్కడ సూక్ష్మరూపంలో తక్కిన రెండు నదులతో సంగమిస్తోంది.

సరస్వతీ నది ఇలా సూక్ష్మరూపంలో ఉండటానికి కారణమేమిటి?



అమ్మవారు మూడు రూపాలు కలిగినవారు. క్రియాశక్తిగా దుర్గ, ఇచ్ఛాశక్తిగా లక్ష్మి, జ్ఞానశక్తిగా సరస్వతి.

పరమశివుడికి దుర్గ, మహావిష్ణువుకు లక్ష్మీదేవి. బ్రహ్మదేవుడికి సరస్వతి అని శక్తి తీర్మానితమైంది.

సృష్టికర్త బ్రహ్మదేవుడు. కనుక తండ్రి సమానుడైనవాడని భావించే పరిణయమాడేందుకు ఇష్టపడక సరస్వతి ఈ చోట పాతాళంలో దాక్కుంది.

ఇది పెరుమాళ్ క్షేత్రం. సరస్వతిని వెదుక్కుంటూ అలసిపోయి బ్రహ్మదేవుడు ఇక్కడకు విచ్చేశారు. మహావిష్ణువు వద్ద విచారించాడు. చిరునవ్వు నవ్వాడు పరంధాముడు. సరస్వతిని పిలిచారు. అందరూ శక్తిదేవి అంశాలేనని ఆమెకు వివరించారు. ఆమె క్లేశాన్ని తొలగించారు. బ్రహ్మదేవునితో వివాహం జరిపించారు.

ఆ సంతోషంతో బ్రహ్మదేవుడు దీనిని యాగ భూమిగా రూపొందించారు.

అ, ఉ, మ అనే శబ్ద సంకేతాల సంగమమే 'ఓం' అనే ప్రణవ మంత్రమైంది. మూడు నదులూ ఈ మూడు శబ్ద సంకేతాల రూపాలు. నోరుతెరవకుండా పలికే 'మ' అనేది రహస్య సరస్వతికి గుర్తు. మూడు నదులు సంగమించే త్రివేణీ సంగమం ఈ ప్రణవమంత్రపు జల స్వరూపం.

ఇంతటి కీర్తి ప్రతిష్టలతో కూడిన ప్రయాగలో తీర్థ మాడటాన్ని హిందువులు జన్మసాఫల్యంగా భావిస్తున్నారు.

గంగానది తీరం నుండి, యుమునానది తీరం నుండి పడవ ద్వారా సంగమ ప్రాంతాన్ని చేరుకోవచ్చు.

ఈత తెలియనివారు కూడా ధైర్యంగా దిగి స్నానమాచరించే రీతిలో ఆ చోట లోతు తక్కువగా నీరు ప్రవహిస్తుంటుంది. ఊతగా పట్టుకోవడానికి అక్కడక్కడా వెదురు కొయ్యలు నాటబడి ఉంటాయి. కొయ్య పలకల వేదికలు కూడా ఉంటాయి.

సంగమం వైపు పడవలలో వెళ్లే భక్తులంతా స్త్రీలు, వృద్ధులు పిల్లలు భక్తి పారవశ్యంతో ఉంటారు.

పడవలోని మహిళలు పిండిదీపాలు వెలిగిస్తారు. చిన్న దీపాలను వెదురు చెక్కలపై ఉంచి నీటిలో విడిచిపెడతారు. కన్నులు మూసుకుని అమ్మవారిని వేడుకుంటూనో, తమ మొక్కులు తీరినందుకు సంతోషిస్తుంటారు.

యమునా నదితో కలిసేచోటువరకూ గంగనదిని శుద్ధ గంగ అని పిలుస్తారు. ఈ గంగలో స్నానం తర్వాత సంగమంలో స్నానం చేయడం శ్రేష్ఠదాయకం.

త్రివేణీ సంగమంలో మునకవేస్తే కోటిపుణ్యాలు ప్రాప్తిస్తాయి. తుదిశ్వాస విడిచితే ఇక జన్మరాహిత్యమే అవుతుంది. మోక్షం ప్రాప్తిస్తుంది.

సంగమంలో మకర సంక్రాంతి, రథసప్తమి, అమావాస్య, చంద్ర, సూర్యగ్రహణాలు వంటి పుణ్య దినాలలో తక్కిన రోజులకంటే అత్యధిక సంఖ్యలో భక్తులు తరలివస్తారు. ఇక కుంభమేళ సమయంలో కోట్లాదిమంది భక్తులు గుమికూడుతారు.

గంగానదిగా, యుమునానదిగా, సరస్వతి నదిగా అమ్మవారు ఇక్కడ సంగమించడం వల్ల ప్రయాగ అమ్మవారి పవిత్ర క్షేత్రంగా మారింది. అయితే ఇది ఆరంభ కాలం నుండి విష్ణు క్షేత్రంగానే విరాజిల్లుతోంది. మహావిష్ణువు ఈ చోట యోగమూర్తిగా ఉండటం వల్ల ప్రళయకాలంలో ప్రయాగకు ముప్పువాటిల్లదు.

ప్రళయకాలంలో భూలోకం పూర్తిగా నీటితో మునిగిపోతుంది. ఆ సమయంలో ప్రయాగలో అక్షయవటం అనే పవిత్ర వృక్షపు నీడలో ఓ వటపత్రంపై విష్ణువు పసిబాలుడి రూపంలో యోగనిద్రలో ఉంటాడని శాస్త్రాలు చెబుతాయి.

అక్షయవటం అనే ఈ శాశ్వత వటవృక్షం వేరు ప్రయాగలోను, మధ్యభాగం కాశీలోను, పిల్లవేర్లు గయలోను వ్యాపించి ఉంటాయి.

ఇన్ని విశేషాలు కలిగిన ప్రయాగలో పన్నెండు సంవత్సరాలకు ఒకసారి వృషభలగ్నంలో బృహస్పతి సంచరిస్తున్నప్పుడు కుంభమేళా నిర్వహిస్తారు.

ఆ సమయంలో కోట్లాదిమంది భక్తులు ఈ పుణ్యతీర్థంలో గుమికూడతారు. కుంభమేళా అనే పేరు ఎలా వచ్చింది?

ప్రయాగ మినహా నాసిక్, ఉజ్జయినీ, హరిద్వార్ క్షేత్రాలలో కుంభమేళా నిర్వహిస్తుంటారు. ఈ నాలుగు క్షేత్రాలకు ఉన్న ప్రాధాన్యత ఏమిటి?

## క్షేత్ర విశేషాలు

| | |
|---|---|
| స్థలం పేరు | : ప్రయాగ |
| క్షేత్ర ప్రత్యేకత | : త్రివేణి సంగమం |
| ఎక్కడ ఉంది | : అలహాబాదులో |
| ఎలా వెళ్ళాలి | : ఆంధ్రప్రదేశ్లోని అన్ని నగరాల నుండి రైళ్ళలో వెళ్ళవచ్చు |
| ఎక్కడ బస చేయాలి | : అలహాబాదు నగరంలో ఎన్నో లాడ్జీలు, రెస్టారెంట్లు, ధర్మసత్రాలు ఉన్నాయి. కాశీ నుండి 125 కి.మీ.ల దూరంలో ఉండటం వల్ల కాశీ ప్రయాణంతోపాటు ప్రయాగ ప్రయాణం చేయడం మంచిది. |
| దర్శన సమయం | : ఇరవై నాలుగు గంటలూ సందర్శించవచ్చు. |



దేవతల కోరిక మేరకు క్షీరసాగరమథనం జరిగింది. అమృతం ఆవిర్భవించింది. దానిని ధన్వంతరీ ఓ కుంభంలో సేకరించారు. దేహదారుఢ్యం కలిగిన అసురుల నుండి ఆ కుంభాన్ని న్యాయపరంగా మాట్లాడి తీసుకెళ్ళలేమని భావించిన బృహస్పతి దానిని చేతపట్టుకుని పరుగెత్తారు.

అలా పరుగిడుతున్నప్పుడు కుంభం నుండి అమృతం పొరలి నాలుగు చోట్ల పడింది. కనుక ఆ నాలుగు ప్రాంతాలు పునీత స్థలాలయ్యాయని పురాణం చెబుతోంది. కుంభంలో నుండి అమృతం జారిపడిన స్థలాల్లో నిర్వహిస్తుండటం వల్ల దీనిని కుంభమేళా అని చెబుతున్నారు.

బయటి ప్రపంచంతో సంబంధం లేకుండా కొండలు, గుహలలో తపస్సు చేసుకునే మహాపురుషులు, సన్యాసులు, సద్గురువులు, సాధువులు ప్రయోగలో నిర్వహించే కుంభమేళాకు గుమికూడతారు. ఆ మహాపురుషుల పాదాలు మోపటం వల్ల ఈ పుణ్యనదులు మరలా పునీతమవుతున్నాయి.

పామరులు, ధనవంతులు, వృద్ధులు, యువకులు, సంసారులు, సన్యాసులు, సాధువులు అందరూ ఎలాంటి తారతమ్యాలు 'అమ్మవారి. కరుణాకటాక్షాల కోసం వేడుకుంటారు. వేగంగా ప్రవహించే ఆ నదీ జలాల స్పర్శించి తరిస్తారు.

అమ్మవారు తన ప్రజలందరినీ కరుణిస్తున్నారు.


అమ్మవారి సోయగాలను తిలకించడానికి, ఆమె అనుగ్రహం పొందటానికి, అమ్మవారే రూపొందించిన పవిత్ర క్షేత్రమే ప్రయాగ! ●


రుచికి, సువాసనకి, ఆరోగ్యానికి నాణ్యమైన
"అజంతా"
వక్కపొడి
రవికుమార్ అండ్ కంపెని - చెన్నై



Beautiful City - Beautiful Hotel

DO NOT MISS
Foreverar your Serivice in the Heart of Visakhaparnam
HOTEL Daspalla
Suryabagh, Visakhapatna - 520 020, A.P., India.
Ph : 2564825 (6 Lines), 2563141 (4 Lines), Fax : 91-0891-2562043
E-mail : dspvizag1@rediffmail.com, Visit us at : www.daspallahotels.com
Call National Toll Free No. : 1800-425-4225



# పానుగంటి లక్ష్మీనరసింహం

పానుగంటి లక్ష్మీనరసింహం గారు వ్యంగ్య రచనలో అందె వేసిన చెయ్యి.

తెలుగు సాహిత్యంలో పానుగంటి రాసిన సాక్షి వ్యాసాలు చిరస్థాయిగా నిలిచిపోయాయి. ఆయన తూర్పుగోదావరి జిల్లా, సీతానగరంలో 1865 నవంబర్ 2న జన్మించారు. పిఠాపురంరాజా సూర్యారావు కోరిక మేరకు పానుగంటి అనేక నాటకాలు రాశారు.

ఆయనను 'ఆంధ్రా షేక్స్పియర్', 'ఆంధ్రా ఎడిసన్' అని పిలిచేవారు. ఆయనకు 'అభినవ కాళిదాసు' అనే బిరుదు ఉంది. 'విప్రనారాయణ చరిత్ర', 'పాదుకా పట్టాభిషేకం', 'రాధాకృష్ణ', 'కాంతాభిరామం', 'రాతిస్తంభం', 'కళ్యాణ రాఘవం' లాంటి ఎన్నో రచనలను తెలుగు పాఠకులకు అందించారు.

ఆయన రాసిన చాటువులు చూడండి ...

**వేపారి కంటె సరసుదు**
**నేపాళపు మాత్రకంటే మేలౌ మందున్**
**వేపాకు కంటె చేదును**
**సాపాటున కంటే సుఖము నహి నహి మహిలోన్!**
**బచ్చుండవు నెర దాతల**
**మ్రుచ్చుండవు శత్రువులకు మహిత జ్వాలా**
**చిచ్చుండవు కవి వర్యుల**
**మెచ్చుండవు మేటి సుగుణ పుట్టీ! సెట్టీ!**

ఆ రోజుల్లో అవి కలిగించిన సంచలనం అంతా యింతా కాదు. "జంఘాల శాస్త్రి" అనే పాత్ర ముఖతః పానుగంటివారు సమకాలిక సాంఘిక దురాచారాలమీద, మూఢ విశ్వాసాలమీద పదునైన విమర్శలు చేసేవారు సాక్షి వ్యాసాల నుండీ కొన్ని మచ్చుతునకలు.

**తోలు బొమ్మలు**

తోలుబొమ్మలాటను చూడడంలోకంటె ప్రేక్షకులను పరిశీలించడంలో వాణీదాసునికి ఆసక్తి ఎక్కువ. ఎన్నియో బొమ్మలను ముగ్గురో నల్వురో తెరలోపల నాడించుచుండ నొక్కబొమ్మను వీరందఱు తెరవెలుపల నాడించుచున్నారు.

ఇంత శ్రమపడి బొమ్మలాట నేల చూడవలయు నని మీరు నన్నడుగుదురేమో! జనులు విశేషముగ జేరియుండినచోటికి బోవుటకు నాకు మొదటినుండియు నుత్సాహము. జనుల ముఖభేదముల బరిశీలించుట, కంఠరవములను శోధించుట, మాటలతీరులను గనిపెట్టుట, వానికిగారణములగు హృదయరసములను విమర్శించుట, స్వభావభేదములను గుర్తెఱుగుట-యిట్లు ప్రకృతిజ్ఞానమును సంపాదించుటయే నాముఖ్యోద్దేశము. పందిటిక్రింద నాడింపబడుచున్న నిర్జీవపు తోలుబొమ్మలను జూచుటకై పోయిన వాడ గాను. బయటనాడుచున్న ప్రాణమున్న తోలుబొమ్మలయాట జూడ బోయితిని.

**స్వభాష -**

ఒక తెలుగువాడు తెలుగు శ్రోతలతో ఆంగ్లంలో ప్రసంగించేసరికి జంఘాలశాస్త్రి ఉద్వేగభరితుడై ఇలా అంటాడు. మ్యావుమని కూయలేని పిల్లి యెచ్చటైననుండునా? కిచకిచలాడలేని కోతిని మీరెక్కడైన చూచితిరా?

...అయ్యయ్యో. మనుజుడే. అంత మనుజుడే. ఆంధ్ర మాతాపితలకు బుట్టినవాడే... అట్టివాడాంగ్లేయభాషనభ్యసించినంత మాత్రమున ఇప్పుడాంధ్రమున మాట్లాడలేకుండునా? ఆశ్చర్యము, అవిశ్వసనీయము. అసత్యము. ఆంధ్రమున మాటాడకుండ చేసినది అశక్తికాదు. అనిష్టత. అసహ్యత. అది శిలాక్షరమైన మాట... తెలుగుబాస యంత దిక్కుమాలిన బాస లేదనియే యా యాంగ్లేయ తేజస్సు నమ్మకము. ●







# ఆత్మీయత



కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ భావకవిత్వం వెలువరిస్తున్న రోజుల్లో ఆయన హృదయస్పందనలోంచి చిందిన మకరంద బిందువులు 'కిన్నెరసాని పాటలు'. ఇవి తెలుగుదనం, తెలుగు సంస్కృతి జాలువారే తేనెవాకలు. భద్రాచలం వెళ్లే దారిలో ఉన్న కొండను చుట్టుకొని ప్రవహిస్తున్న వాగుని చూసి విశ్వనాథ ఒక అద్భుతమైన తెలుగింటి కథను సృష్టించి ఈ గేయకావ్యాన్ని రచించారు.

కిన్నెరసాని పదం పూర్వాపరాలను పరిశీలిస్తే... యక్షులు, గంధర్వుల్లా కిన్నెరులు కూడా దేవతాగణానికి చెందినవాళ్లే. వాళ్లు కూడా సంగీత ప్రియులే. ఇక సాని 'స్వామిని' శబ్దం నుంచి పుట్టింది. మొత్తానికి 'సాని' అంటే 'స్త్రీ'. కిన్నెరసాని అంటే 'కిన్నెర జాతికి చెందిన స్త్రీ'. మరో అర్థంలో... దశవిధ వీణల్లో కిన్నెర కూడా ఒకటి. కిన్నెరసాని అంటే 'కిన్నెర వీణలా మోగే నీటి ప్రవాహంగల నది' అని చెప్పుకోవచ్చు. నిజానికి ఆ నదికి ఆ పేరు ఏ అర్థంలో పెట్టారో తెలియదు, కానీ పైన పేర్కొన్న అర్థాలు విశ్వనాథ ఊహకి బలం చేకూర్చి ఉంటాయి.

కిన్నెరసాని గోదావరికి ఉపనది. ఈ నది వరంగల్ జిల్లాలో జన్మించి, సుమారు 100 కిలోమీటర్లు ప్రవహించి భద్రాచలం దిగువన గోదావరితో సంగమిస్తుంది. విశ్వనాథ సత్యనారాయణవాళ్లకు ఈ వాగు సమీపంలో భూములు ఉండేవి. ఓసారి తమ భూములు చూసేందుకు తండ్రితోపాటు వెళ్లారు విశ్వనాథ. మార్గమధ్యంలో పోలవరంలో విడిది చేశారు. అప్పుడు అక్కడివాళ్ల మాటల్లో 'కిన్నెరసాని వాగు' గురించి విశ్వనాథకు తెలిసింది. వినసొంపుగా ఉన్న ఆ పేరు ఆయన మనసులో నాటుకుపోయింది. మరునాడు ఉదయం ఆ వాగుని చూశారు. మంద్రంగా సాగిపోతున్న వాగు మోతలు ఆయనలో తెలియని భావ పరంపరలను రేకెత్తించాయి. ఇది 1917-18ల నాటి సంఘటన. ఆతర్వాత కవి మనసులో కిన్నెరసాని ఒక ఊహాప్రేయసిగా రూపుదిద్దుకొంది. తనను తాను కావ్యంగా మలచుకొని, జయంతి పత్రికలో 1927లో 'కిన్నెరసాని పాటలు'గా వెలువడింది.

## నదిని సృష్టించిన ఇంటిపోరు...

కిన్నెర మహా పతివ్రత. అందరు తెలుగు కన్నెల మాదిరిగానే ఆమెది ఉద్విగ్న హృదయం. తెలుగు కుటుంబాలలో సామాన్యమైన అత్తాకోడళ్ల పోరాటం ఆ ఇంట్లోనూ జరిగింది. అత్త కిన్నెర మీద నిందలారోపించేది. ఓమారు ఆవిడ వేసిన నింద భరించడం కష్టమైంది. కిన్నెర హృదయం శోకంతో ప్రళయ సముద్రం అయింది. కిన్నెర భర్తేమో... తల్లిని కాదనలేడు. భార్యను ఓదార్చలేడు. ఇది తట్టుకోలేక కిన్నెర ఆవేశంగా అడవుల వెంట పరుగెత్తింది. ఆమె వెనకాలే భర్త బయలుదేరాడు. తనను వీడిపోవద్దని ఆమెను కౌగిలించుకున్నాడు. ఆ కౌగిట్లోనే కరిగి నీరై వాగై ప్రవహించింది కిన్నెర.

వాగుగా మారి, వేగంగా సాగిపోతున్న కిన్నెరను చూసి ఆమె భర్త శోకిస్తూ 'ఓహో! కిన్నెరసానీ, ఓహో! కిన్నెరసానీ' అని పిలుస్తాడు. ఎంత పిలిచినా కిన్నెర రాకపోవడంతో, భర్త దుఃఖితుడై శిలలా నిలబడిపోయాడు. అప్పటికి కానీ కిన్నెరకు తన భర్తకు తనంటే ఎంత ప్రేమో అర్థంకాలేదు. అయితే వెనక్కి వెళ్లి మళ్లీ భర్తతో కలిసి ఉందామని తాపత్రయ పడింది. కానీ తను ఇప్పుడు నదిగా మారింది. మనిషిగా ఉన్నప్పుడు కిన్నెర ఎంత ఒయ్యారో, ఎంత నెమ్మదో... నదిగా మారిన తర్వాత కూడా తన సహజగుణం పోగొట్టుకోక, అంతే సౌమ్యంగా నడిచిపోతోంది. అలా పోగా పోగా ఒయ్యారి నడకలు కాస్తా నృత్యంగా మారాయి. నృత్యంతోపాటు పాటలూ మొదలయ్యాయి.

ఆమె పాట గాలిలో తేలితేలి దూరతీరాలకు చేరసాగింది. దూరంగా ఉన్న సముద్రుడికి లీలగా ఆ పాట వినిపించింది. మధురమైన కిన్నెర పాట విని కడలిరాజు మనసు ఊయలలూగింది. తగని 'కోరిక'చే ఆమెను చూడాలని 'బొటనవేళ్ల'పై నిలిచాడు. నదులన్నీ నాలోనే కలవాలి అన్న గర్వం సముద్రుడిది. పైగా రాజులు 'నవప్రియులు'. గంగ, యమున వంటి ఉత్తమ ఇల్లాళ్లు ఉన్నా చిన్న వాగైన కిన్నెరపై మనసు పడ్డాడు సముద్రుడు. ఇది తగదు. ఎందుకంటే? కిన్నెర 'సహజంగా నది' కాదు తనతో చేరడానికి. ఆమె నదిగా మారిన పడతి. అందుకే కిన్నెర... గంగ తన యిల్లాలు కాదటే/ యమున తన యిల్లాలు కాదటే/ ఎంతమందీ లేరు, ఇన్ని యేళ్లూ వచ్చి/ చిన్నివాగును చూచి చిత్తమెరియించుకో/ తనకునిది తగదూ కడలి రాజునకూ... అని అనుకుంటుంది. ఇక కడలి కామప్రవృత్తితో ఎంత పొంగిపోయినా ప్రకృతిసిద్ధమైన 'చెలియలికట్ట'ను దాటలేకపోయాడు.

కడలిపొంగును చూసి, రాబోయే కీడును ఊహించి... మనసులో దిగులు నిండిన కిన్నెర 'హా' అని ఏడ్చింది. నీటి సహజగుణం పల్లానికి ప్రవహించడం. దాంతో కడలిపోక తప్పక, అతి ప్రయత్నం మీద రాళ్లను, పొదలను అడ్డం చేసుకొని ఆగడానికి ప్రయత్నించి విఫలమైంది. తనంటే భర్తకు గల ప్రేమని గుర్తించలేక పోవడం, తొందరపాటుతో ఇల్లు వదలి రావడం, కరిగి కరిగి నీరవడం, ఇది తట్టుకోలేక భర్త శిలగా మారడం, ఒంటరిగా పయనిస్తున్న తనను పరపురుషుడైన కడలి కామించడం... అన్నింటినీ తలచుకొని, తలచుకొని దుఃఖించింది కిన్నెర. ఇక్కడ కిన్నెరతోపాటు కుందేళ్లు, లేళ్లు, అడవి పిచ్చుకలు, నీటి పులుగులూ ఏడ్చినట్లు వర్ణిస్తాడు విశ్వనాథ. హిందూ ధర్మం, సంస్కృతి మూర్తీభవించిన తెలుగు ఆడపడుచు కిన్నెరకు కడలిపొంగు వల్ల కలిగిన దుఃఖం అలవి కానిది.

అయితే కేవలం దుఃఖించడం పరిష్కారం కాదు. ఇక్కడ కిన్నెర తెలివిగా ఆలోచించింది. ఆపద సమయంలో ఎవరినన్నా ఆశ్రయించి రక్షణ పొందాలి. మరి సముద్రుడేమో ఎవ్వరినీ లెక్కచేయడు. అందుకే కిన్నెర 'గోదావరి'ని ఆశ్రయించింది. తన భార్యనే ఆశ్రయించడంతో సముద్రుడి గుండెల్లో రాయిపడింది. తన పొంగును కుదించుకొని మారుమాట్లాడక ఊరుకొన్నాడు.

గోదావరి కిన్నెర కథ విని, అభయమిచ్చి, కెరటాలు చాచి రమ్మని పిలిచింది. గోదావరీ దేవి గొప్ప గుణాల పెద్ద ముత్తయిదువ. తోటివాళ్ల కష్టాలకు కరిగిపోయే కరుణామయి. ఒకప్పుడు సీతారాముల ఎడబాటు దుఃఖాన్ని చూసి ఉన్నందువల్ల కిన్నెర దుఃఖాన్ని అర్థం చేసుకోగలిగింది.

**గోదావరి జాలి గుండెగూడులు కదలి**
**సాగి కిన్నెర కెదురుపోయీ- ఆమె**
**లో దిగులు తరగ చేదోయి వారించి**
**ఆదరముచే నామె నదిమి కౌగిట బూని**
**ఏదీ నీ మొగము నా తల్లీ**
**నీ దిగులునిక మాను చెల్లీ**

అంటూ తన ఒడిలోకి తీసుకొని ఓదార్చింది. కిన్నెరకు గొప్ప రక్షణ లభించింది. వాగై గోదావరిలో చేరిపోవడంతో కిన్నెరకు, శిలైనందుకు ఆమె భర్తకూ మరణం లేదు. అలా ఇద్దరూ సాహితీ లోకంలో శాశ్వతంగా నిలిచిపోయారు.

## ప్రవహించిన తెలుగుదనం

కిన్నెరసాని చిత్రణలో తెలుగు బాలికల అందచందాల్ని, ఆటపాటల్ని చాటాలన్న కవి ఆరాటం కనపడుతుంది. అసలు కావ్యం మొదట్లోనే అత్తా కోడళ్ల పోరును

# రవీంద్రనాథ్ ఠాగూర్

## అద్భుతమైన కవిత

### మనసుతో చదివి మరచిపోక మనసులోనే ఉంచుకొందాము

నేనిక లేనని తెలిశాక విషాదాశ్రులను
వర్షిస్తాయి నీ కళ్ళు..
కానీ మిత్రమా! అదంతా నా కంట పడదు!
ఆ విలాపమేదో ఇపుడే నా సమక్షంలోనే కానిస్తే పోలా!

నీవు పంపించే పుష్పగుచ్ఛాలను
నా పార్థివదేహం
ఎలా చూడగలదు?
అందుకే... అవేవో ఇప్పుడే పంప రాదా!


నా గురించి నాలుగు మంచి మాటలు పలుకుతావ్ అప్పుడు
కానీ అవి నా చెవిన పడవు..
అందుకే ఆ మెచ్చేదేదో ఇప్పుడే మెచ్చుకో !

నేనంటూ మిగలని నాడు నా తప్పులు క్షమిస్తావు నువ్వు !
కానీ నాకా సంగతి తెలీదు..
అదేదో ఇపుడే క్షమించేయలేవా?!

నన్ను కోల్పోయిన లోటు నీకు కష్టంగా తోస్తుంది
కానీ అది నాకెలా తెలుస్తుంది?
అందుకని ఇప్పుడే కలిసి కూర్చుందాం కాసేపైనా !

నాతో మరింత సమయం గడిపి ఉండాల్సిందని నీకనిపిస్తుంది
అదేదో ఇప్పుడే గడపవచ్చుగా మనసారా!

సానుభూతి తెలపడానికి నా ఇంటి వైపు అడుగులు వేస్తావ్...
నా మరణ వార్త విన్నాక!
సంవత్సరాలుగా మనం ఏం మాట్లాడుకున్నామని?



ఇప్పుడే నావైపు చూడు, నాతో మాట్లాడు, బదులు పలుకుతాను, కాసేపైనా గడుపుతాను, హాయిగా నీతో మెలుగుతాను!"

ఇదే విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ రాసిన అద్భుతమైన కవిత. అందుకే బ్రతికుండగానే ఆప్యాయంగా పలకరించుకుందాం! కష్టసుఖాలు పంచుకొందాం! ఒకరికొకరమై మెలుగుదాం! ఉన్నన్నాళ్ళూ కలిసిమెలసి బతుకుదాం!! ఈరోజు కలిసిన, మాట్లాడిన వ్యక్తి మళ్ళీ కలుస్తాడో లేదో? మాట్లాడతాడో లేదో? **ఏది శాశ్వతం? ఎవరు నిశ్చలం?**

## కొద్దిసేపు నవ్వుకోండి

ప్రఖ్యాత అవధాని శ్రీ గరికపాటి వారి కొన్ని చతుర సమాధానాలు...

**ప్రశ్న:: "అయ్యా! అర్థనారీశ్వరుడికి బట్టలు పెట్టాలనుకుంటున్నాము. ఏంపెడితే బాగుంటుంది?"**

**అవధాని గారు :** జీన్స్ ఫాంట్ టీ-షర్ట్ పెట్టండి. ఇప్పుడు ఆడా మగ అవేగా వేసుకుంటున్నారు.

**ప్రశ్న : "ఎక్కడకైనా వెళ్ళాలంటే లేడీస్ ఆలస్యంగా తయారు అవుతారేంటండి?"**

**అవధాని గారు:** లేడీ ని తిరగేస్తే "డీలే" నే కదా మరి.

**ప్రశ్న: "బ్రహ్మ కు గుడి కట్టరెందుకండి?"**

**అవధాని గారు:** నాలుగు ముఖాలు గదా! సరిపడా నైవేద్యం పెట్టాలంటే చాలా ఖర్చు అవుతుందని.

**ప్రశ్న: "పూర్వ కాలంసమాజం బాగుండేది, మరి ఇప్పుడు చెడిపోయింది. ఎందుకంటారు?"**

**అవధాని గారు:** అప్పట్లో ఆత్మబలం, ఆత్మగౌరవం, ఆత్మీయులు వంటి సినిమాలు వచ్చేవి. ఇప్పుడు పోకిరి, జులాయి, ఇడియట్ లాంటి సినిమా లొస్తున్నాయి మరి.

కావ్యవస్తువుగా స్వీకరించటం తెలుగింటి వాతావరణాన్ని కళ్లముందు ఉంచుతుంది. కిన్నెరను గురించి చెబుతూ 'అందరు తెలుగు కన్నెలకు మల్లెనే ఉద్విగ్న హృదయ' అనడం వల్ల ఏదో 'తెలుగు కథ' చదువబోతున్నామనే ఉత్కంఠ, ఉత్సాహం కలుగుతుంది పాఠకునిలో.

సామాన్యంగా కావ్యంలోని ప్రత్యేక ఘట్టాల్లో కవి 'ఆత్మీయత' ఇట్టే బయటపడుతుంది. కిన్నెరసాని 'తెలుగు వాగై పారెనే' అని చెబుతూ, ఆ వాగు గలగలల్ని 'తెలుగు పాటలు' అనడంలో ఆంతర్యం ఆయనకు తెలుగుపట్ల ఉన్న గాఢమైన మమకారమే. కిన్నెర 'తెలుగు వొదుగులు పోయెనే' అన్న పాదం నుంచి తెలుగు కన్నెలు వీధిలో సహజ బిడియంతో ఒదిగి ఒదిగి నడిచిపోయే దృశ్యం పాఠకుల కళ్లముందు మెదలుతుంది. ఇక 'తెలుగు పిట్టలు', 'తెలుగు పాటలు' పాడినవి అనడం తెలుగు అంటే కవికెంత అభిమానమో తెలుస్తుంది. భద్రాద్రి రామయ్యను తెలుగు దేవుడంటూ... ఆయన దర్శనానికి దారితీసే తోవలో కాచుకుంది కిన్నెర అంటారు విశ్వనాథ. అంతేకాదు రామయ్య దర్శనానికి వెళ్లే తెలుగు యాత్రికులకు చల్లని నీడ, నీళ్లు ఇచ్చే పుణ్యాత్మ, పూతాత్మ అట కిన్నెర!

కులపాలికా శృంగారానికి పట్టంకడుతూ జానపద బాణీలో రాసిన ఈ కావ్య ఇతివృత్తం విశ్వనాథ మదిలో మెదిలిందే. దీనికి ఇంచుమించు సమాంతరంగా ఉండే కావ్యం ఆంగ్లంలో షెల్లీ రాసిన 'ఎరితూజా'. మొత్తానికి తెలుగు నేలమీద పారే ఒక వాగు మరో పెద్ద నదిలో సంగమించే దృశ్యం ఆలంబనగా... తెలుగుదనానికి పెద్దపీటవేస్తూ రాసిన అపురూపమైన కావ్యం ఇది. అందుకే 'కిన్నెరసాని పాటలు మొదలు నా రామాయణం వరకు నేను తెలుగువాడను. తెలుగు కవిని' అన్న విశ్వనాథ మాటలు అక్షరసత్యాలు.

– సేకరణ

పూర్వం ఉత్తరాలు రాసేటప్పుడు – శ్రీరస్తు, క్షేమం, ఉభయకుశలోపరి వంటి పదాలతో ప్రారంభించేవారు. 'మీ యోగక్షేమాలు తెలపండి, అందరినీ అడిగినట్లు చెప్పండి' అని ముగించేవారు. ఇవాళ ఉత్తరం అనే మాట 'ఉత్త'గా మిగిలిపోయింది. ప్రపంచమంతటినీ ఒకే కుటుంబంలా భావించాలని భారతీయ ధర్మం చెబుతోంది. నేటికాలంలో 'నా వరకే' అన్నంతగా స్థాయి దిగజారింది.

కుటుంబంలో అత్యంత ఆత్మీయంగా ఉండాల్సినవారే పరాయి వ్యక్తులవుతున్నారు. ఎవరిమీద ఎవరికీ నమ్మకం ఉండటం లేదు. ప్రేమ, ఆత్మీయత, అనుబంధాలు, బాంధవ్యాలు పెద్దగా కనిపించడంలేదు. అన్నీ కృత్రిమం!

పెళ్లిలో, విందులో కలుసుకుని ఒలకపోసే ప్రేమ, అభిమానం... ఆ పూట వరకే. ఇది అందరికీ వర్తిస్తుందని కాదు కాని, అనేక చోట్ల పరిస్థితి ఇదే. 'అటువంటివారిలో నేను లేను' అనుకుని తృప్తిపడాలి. అంతే! 'అందరూ బాగుండాలి, వారిలో నేనుండాలి' అనుకొనే రోజులు రావాలి.

ఈ విపత్కర స్థితికి నిష్కృతి ఒక్కటే– 'ఆధ్యాత్మిక వికాసం'. అంటే, కేవలం ఒక్క దైవచింతనే కాదు. సాటి ప్రాణి జీవనగీతానికి మనిషి చక్కని బాణీ కూర్చాలి. ప్రేమ, సత్యం, త్యాగభావన అతడి మనసులో వెల్లివిరియాలి. అప్పుడే అన్ని పండుగల పరమార్థాలూ అవగతమవుతాయి. మన కుటుంబ వ్యవస్థ బలోపేతమవుతుంది. 'అంతా మనవారేనా' అనే అనుమానం పోయి 'అంతా మనవారే'నన్న ఆత్మీయ భావన వెలుగొందుతుంది. ఆత్మవిశ్వాసానికి అదే శ్వాసగా మారుతుంది!

# పెద్ద వారి చేయి ఎల్లప్పుడూ పైనే ఉండే విధంగా చూసుకోండి

"మొన్నామధ్య మా స్నేహితుడి ఇంటికి వెళ్ళాను. నేను వెళ్ళేసరికి మా స్నేహితుడు, భార్య చాలా హడావుడిగా వున్నారు."

"ఏవిటి ఏదో పండుగ వాతావరణం కనిపిస్తోంది...ఏవిటి విశేషం" అడిగాను.

"మా అమ్మాయి సుధ తెలుసుగా. దానికి మంచి ఉద్యోగం వచ్చింది. ఇవాళ అది మొదటి నెల జీతం అందుకునే రోజు. అందుకని... దిష్టి తీయడం... తీపి తినిపించడం" అంటూ చాలా ఉద్వేగంగా, ఉత్సాహంగా చెప్తుండగానే సుధ వచ్చింది. వరండాలో చీకట్లో వున్న మేము సుధకి కనిపించలేదు.

లోపలికి వెళ్ళిపోయింది...

సుధ లోపలికి వెళ్ళగానే నా స్నేహితుడి ముఖంలోకి చూశాను... వెలిగి పోతోంది.

క్షణం తర్వాత లోపలి నుంచి మాటలు వినబడుతున్నాయి.

"తొలి జీతం కదా నాన్న గారికి ఇవ్వమ్మా"

"ఇవ్వను" తెగేసి చెప్పినట్టు సుధ గొంతు వినబడింది......

అప్రయత్నంగా మా స్నేహితుడి ముఖం వంక చూశాను. ఫ్యూజ్ పోయిన బల్బ్‌లా మాడిపోయి వుంది. నేను అక్కడ వుండడం సబబు కాదనిపించి లేవబోయాను.

నా చెయ్యి పట్టుకుని కూర్చోమన్నట్టు లాగాడు. వాడి చెయ్యి సన్నగా వణుకుతోంది.

"తప్పే....అలా అనకూడదు... నీ సంతోషం చూడాలని నువ్వు ఎప్పుడెప్పుడు వస్తావా అని ఎదురు చూస్తున్నారు నాన్నగారు. వెళ్ళు... వెళ్ళి జీతం ఇచ్చిరా..." అంది స్నేహితుని భార్య.

"ఏంటమ్మా.....ఒకసారి చెప్తే అర్థం కాదా... నేను ఇవ్వను... ఆ టేబుల్ మీద పెడతా... వచ్చి తీసుకోమను..."

ఈ సంభాషణ వింటున్న మా వాడు తలొంచుకుని కూర్చున్నాడు. కళ్ళల్లో నీళ్ళు నిలిచాయేమో చీకట్లో నాకు కనబడలేదు, చెంప చెళ్ళుమన్న శబ్దం.

"అమ్మా"

"ఛీ.....ప్రేమ లేదు, కనీసం విశ్వాసం కూడా లేదే నీకు" ఏడుపు దాచుకోలేకపోతోంది తల్లి.

"అమ్మా...ఎంతసేపూ, మీ వైపునుండి ఆలోచించడమేనా. నేనెందుకు ఇవ్వనంటున్నానో అడగరా..."

"అమ్మా....చిన్నప్పట్నించీ నాన్న నన్ను ఎంతో గారాబంగా పెంచాడు. చిన్నప్పట్నించి ఐస్ క్రీమ్ దగ్గర్నించి ఇవాళ పొద్దున్న ఆఫీస్ కి వెళ్ళడానికి ఆటోఖర్చుల దాకా అన్నీ నాన్నే ఇచ్చేవారు కదా.

అలా ఇచ్చిన ప్రతిసారీ నాన్న చేయి పైన నా చేయి కిందా వుండేది. అలాంటిది ఇప్పుడు తగుదునమ్మా అని జీతం నాన్నకిస్తే నాన్న చేయి కిందా నా చేయి పైనా వుంటుందమ్మా.


అది నాకిష్టం లేదు. నాన్న చేయి ఎప్పుడూ పైనే వుండాలమ్మా. అందుకే ఇవ్వనంటున్నానమ్మా" అంటూ భోరుమని ఏడ్చింది సుధ...

అది విన్న మా స్నేహితుడు భావోద్వేగంతో "అమ్మా సుధా.....నా తల్లీ" అని పెద్దగా ఏడుస్తూ లోపలికి పరిగెత్తాడు...

వస్తారా అని చెప్పి మనోడి వంక చూశాను. కళ్ళనిండా నీళ్ళు తుడుచు కోవడంతో కూడా మరిచిపోయి చూస్తున్నాడు.

దీని వల్ల మీకెం అర్థం అయింది.

మన కన్నా వయసులో పెద్ద వారికి మన చేయి పైన వుండేలా ఇవ్వకూడదు. దోసిలిలో పట్టుకుని వారిని తీసుకోమనాలి. అంతే కాదు ఆ సర్వలోకాల సృష్టికర్త అయిన భగవంతుని పేరుతో మీరు ఎవరికి ఏమి ఇవ్వాలనుకున్నా మొత్తం మీ శరీరాన్ని, తలను వంచి భగవంతునికి కృతజ్ఞతా పూర్వకంగా ఇవ్వడం నేర్చుకోండి.



గంగలో స్నానమాచరిస్తున్న లక్షలాది మందిని చూసిన ఒక ఋషికి ఒక సందేహం వచ్చింది!

వెంటనే గంగానదినే అడిగాడట!

అమ్మా! ఎందరో ఎన్నో పాపాలు చేసి నదిలో మునకలేస్తున్నారు. వారి వారి పాపం వదిలేస్తున్నారు. మరి ఇందరి పాప భారం ఎలా మోస్తున్నావు? తల్లీ! అని.

అందుకా గంగమ్మ తల్లి "నాయనా నేనెక్కడ ఆ పాపభారం మోస్తున్నాను? అవి అన్నీ తీసుకెళ్ళి ఎప్పటికప్పుడు సముద్రంలో కలిపేస్తున్నాను" అని బదులిచ్చిందట.

అయ్యో అన్ని పుణ్య నదులు ఇంతేకదా! పాపాలన్నీ సముద్రంలోనే కలిపేస్తే ఆ సముద్రుడు ఎలా భరిస్తున్నాడో?అనుకొని!

సముద్రుడిని అడిగాడు!

ఎలా మోస్తున్నావు? ఈ పాపభారాన్ని!?! అని!

దానికా సముద్రుడు!

నేనెక్కడ భరిస్తున్నాను?! ఆ పాపాలను వెంట వెంటనే ఆవిరిగా మార్చి, పైకి మేఘాల లోనికి పంపిస్తున్నాను' అని బదులిచ్చాడట.

అరే!!! ఎంతో తేలికగా కదిలి పోయే మేఘాలకు ఎంత కష్టం వచ్చింది! అని అనుకుంటూ!

ఓ మేఘ మాలికల్లారా ఎలా భరిస్తున్నారు? ఈ పాప భారాన్ని! అని అడగగా!!!

అవి పకపకా నవ్వి! మేమెక్కడ భరిస్తున్నాం? ఎప్పటికప్పుడే మీ మీదే కురిపించేస్తున్నాం వర్ష రూపేణా'! అని బదులివ్వగా...

ఓహో!!!

ఆ పాపాలన్నీ మన మీద పడి మనమే అనుభవిస్తున్నా మన్నమాట!

అయితే ఎట్టి పరిస్థితుల్లో కూడా! ఎవరూ కూడా! కర్మ ఫలితాలు వదిలించు కోలేమని!!!! గ్రహించాడు అక్కడ స్నానమాచరిస్తున్న ఋషి!

**ఇదం తీర్థమిదం తీర్థం భ్రమన్తి తామసా జనాః**

**ఆత్మతీర్థం నజానన్తి కథం మోక్షః శృణు ప్రియే.**

ఈ తీర్థంలో స్నానమాచరించిన పుణ్యం కలుగును! ఆ తీర్థంలో స్నానమాచరించిన మోక్షం కలుగును! అని... తీర్థ స్నానమునకై పరుగు లెత్తెడు మానవులు "భ్రమకు లోబడిన వారు"! ఆత్మ జ్ఞాన తీర్థంలో స్నాన మాచరించని వారికి మోక్ష మెటుల కలుగును?!? అని ఈ శ్లోకం అర్థం.

**కర్మ కర్మణా నశ్యతి కర్మ!**

అంటే... కర్మ అనేది కర్మతోనే నశిస్తుంది.




## శ్రీశ్రీశ్రీ విద్యాప్రకాశనందగిరి స్వాముల వారు

# కనువిప్పు

అనేక సంవత్సరముల క్రిందటిమాట. గుజరాతు ప్రాంతమందలి ఒక విద్యార్థి విశ్వవిద్యాలయమందు పట్టభద్రుడై ఉన్నత విద్యకొఱకై పశ్చిమదేశమునకు వెళ్ళెను. అతడు చాల చురుకైన విద్యార్థి. ప్రతితరగతి యందును తక్కిన విద్యార్థు లందఱికంటెను ఎక్కువ మార్కులు సంపాదించుచుండెను. అందువలన గవర్నమెంటు వారు ఉచితవేతనమును (Scholarship) ఇచ్చి ఐ.సి.ఎస్.(I.C.S.) అను పెద్ద పరీక్ష చదువుటకై లండన్ పట్టణమునకు అతనిని పంపిరి, అతనిపేరు త్రివేది.

గుజరాతు ప్రాంతంలోని వారి పేర్లు ద్వివేది, త్రివేది, చతుర్వేది అని ఈ ప్రకారంగా తరచు ఉండుచుందును. ఆ త్రివేది అను విద్యార్థి ఉన్నతపరీక్షకొఱకై చక్కగ చదివి, పరీక్షవ్రాసి, ఆ లండన్ పట్టణమందు, తత్పరిసరమందు చూడవలసిన విశేషస్థలము లన్నిటిని చూచి తిరిగి భారతదేశమునకు పయన మగుటకు సంసిద్ధ డగుచుండెను.

ఆ కాలమున లండన్ పట్టణమున ఒక మహావిద్వాంసుడు, ప్రజ్ఞాశాలి, అద్భుతశీలసంపన్నుడు, తపస్వి అయిన ఒక మహానుభావుడు నివసించుచుండెను. అతనిపేరు మాక్స్‌ముల్లరు (Maxmuller). అతని పవిత్రతను జూచి మోక్షముల్లరు అని కూడ కొందరు పిలుచుచుందును. వివేకానందస్వామి ఆతని గుణగణములను విని. నేరులో వారిని సందర్శించి, వారి ఔన్నత్యమునకు, తపశ్శక్తికి అచ్చెరువొంది యుండెను. మాక్స్‌ముల్లరు వేదముల నన్నిటిని ఇంగ్రీషుభాషలోనికి అనువదించెను. పైన తెలిపిన త్రివేది అను విద్యార్థి తన విద్యావ్యాసంగమును పూర్తిచేసికొని భారతదేశమునకు తిరిగివచ్చు తరుణమున మిత్రుడొకడు మాక్స్‌ముల్లరుయొక్క ఖ్యాతిని గూర్చి అతనికి వివరించి చెప్పి, వారిని తప్పక దర్శించి వెళ్లుట శ్రేయస్కరమని సలహా నొసంగెను.

అట్లే ఆ విద్యార్థి మాక్స్‌ముల్లరుగారిని దర్శించుటకై వారి గృహమున కేగెను. అట్లు వెడలి ఇల్లు చేరగనే తనపేరు ఒక చీటిపై వ్రాసి దర్శనమునకు అనుమతించ వలసినదిగ కోరి దానిని గేటువద్దనున్న సేవకునకు ఇచ్చి లోనికి పంపెను. అదే సమయమున మాక్స్‌ముల్లరు ఇంటిలోపల తనగదిలో కూర్చుండి యజుర్వేదముయొక్క అనువాదము ఇంగ్లీషులోనికి గావించుచుండిరి. అపుడొక కఠినమైన సంస్కృత పదము వారికి సందర్భించగా, దానికిసరియైన ఇంగ్లీషు పదమేదియో యని దీర్ఘముగా విచారించుచుండిరి. ఎంత విచారించినను, వారికి ఆ సంస్కృతపదముయొక్క అర్థము గాని, దానికి సరియైన ఇంగ్లీషు పదము గాని స్ఫురణకు రాకుండెను. అయ్యవసరమున నతడు తన మనంబులో నిట్లు భావించుకొనుచుండెను – భారతదేశము వేదములకు పుట్టిల్లు. అచట వేదశాస్త్రములను క్షుణ్ణముగ తెలిసిన విద్వాంసులెందఱో ఉందురు. వేదములలోని ప్రతిపదమునకు అర్థమును వారు వివరించి చెప్పగలరు. అయితే వారి సహాయము ఇపుడు నాకెట్లు లభించగలదు? దాదాపు నాలుగువేల మైళ్ళ దూరమున నున్న భారతదేశవాసులలో నాకిపుడు సంబంధమెట్లు కలుగగలదు?! వేదాధ్యయన కుశలుడగు పండితు డెవడైన భారతదేశమునుండి ఇచ్చోటికి వచ్చినచో ఈ సమయమున నాకెంత మేలు కలుగును?! నా అనువాదము నిరాటంకముగ సాగిపోవునుగదా? కాని ఇది యంతయు నా ఊహాప్రపంచము, ఎక్కడ భారతదేశము ఎక్కడ లండన్ పట్టణము!

– అని ఈ ప్రకారముగ ఋషివర్యుడగు ఆ మాక్స్‌ముల్లరు తలపోయుచుండగా ఇంతలో సేవకు డొకడు వచ్చి ఒక చీటి తెచ్చి వారికిచ్చెను. ఆ చీటిలో ఇట్లు కలదు. Trivedi from India has come for interview. "భారతదేశమునుండి త్రివేది అనువారు శ్రీవారిదర్శనమునకై వచ్చిరి"ఆ వాక్యములను చదువగనే మాక్స్‌ముల్లరుగారికి పరమానందము కలిగెను. ఒడలంతయు గగుర్పాటు జెందెను. "ఓహో! "త్రివేది" అనగా మూడువేదములను చదివినవారెవరో ఇచటికి వచ్చినారు! ఒక వేదమే కాదు. మూడు వేదములు. నా అదృష్టము పండినది. చక్కని ఘనపాఠి భారతదేశమునుండి ఇచ్చటకు వచ్చినాడు. అతనివలన నా సంశయము తీర్చుకొందును!' అని తలంచి వెంటనే వారిని లోనికి తీసుకొని రావలసినదిగా సేవకుని ఆజ్ఞాపించెను. త్రివేది లోనికి రాగానే వారికి సముచిత ఆసన మొసంగి గౌరవించెను. అపుడు వారిరువురకును ఈ క్రింది సంభాషణము జరిగెను.

మాక్స్‌ముల్లరు: మీరెవరు?

త్రివేది: నేను భారతదేశమునుండి ఐ.సి.యస్. పరీక్షకొఱకై చదువుటకు లండన్ వచ్చిన విద్యార్థిని.

మా: మీరు నాయొద్దకు వచ్చిన పనియేమి?

త్రి: మా పరీక్షలు పూర్తి అయినవి. తిరిగి భారతదేశమునకు బోవుచున్నాను. తమకీర్తి విని తాము భారతావనికి పరమ ఆప్తులని తెలిసికొని తమదర్శనము చేసికొని వెళ్ళుటకై వచ్చినాను.

మా: ఇపుడు స్వదేశమునకు బోయి మీరేమి చేయుదురు?

త్రి: నేను చదివిన పరీక్ష చాలపెద్దది (I.C.S.). అందు ఉత్తీర్ణుడు కాగానే ప్రభుత్వమువారే నాకొక పెద్ద ఉద్యోగమును కల్పించెదరు.

మా: ఉద్యోగము వచ్చిన పిదప మీరేమి చేయుదురు?

త్రి: నా విధులను సక్రమముగ నిర్వహించుచు ప్రభుత్వము వారిచ్చు జీతముతో నా జీవితము హాయిగా గడుపుదును.

మా: తరువాత ఏమి చేసెదరు?

త్రి: వివాహము చేసికొందును.

మా: తరువాత?

త్రి: ఇక తరువాత చెప్పవలసిన పనియేమి? ఒకటి, రెండు మూడు... ఇంటినిండా సైన్యం.

మా: ఓహో! సంతానమా! సరే, తరువాత!

త్రి: పిల్లలు, నేను, నా సంసారము, నా ఆనందము! జీవితమును హాయిగ వెళ్ళబుచ్చెదను.

మా: తరువాత?

త్రి: తరువాత కొంతకాలమునకు నా వయఃపరిమితి పూర్తి కాగా ఉద్యోగమునుండి రిటైర్ అగుదును.

మా: తరువాత?

త్రి: తరువాత ఇక ఏమియు పనిఉండదు. కావున తీరికగా కాలం గడుపుదును.

మా: తరువాత?

త్రి: వృద్ధుడ నగుదును.

మా: తరువాత?

త్రి: చనిపోవుదును.

మా: తరువాత?

త్రి: మహాప్రభో! ఆ తరువాత విషయము నాకు తెలియదు, క్షమింపుడు.

మా: మీరెవరో అంతయు తెలిసినవారని నేను మొదటలో ఊహించితిని.

# జ్ఞానిని, అజ్ఞానిని అనుకరించకూడదు

ఎవరిని మీరు అనుకరించాలి అంటే ? ఒక జ్ఞానిని మీరు అనుకరించలేరు, ఒక అజ్ఞానినీ మీరు అనుకరించకూడదు. బాగా జ్ఞాపకం పెట్టుకోండీ ఈ విషయం... ఒక జ్ఞానిని అనుకరించలేరు !

ఒక భగవాన్ రమణులు గోచీ పెట్టుకొన్నారుగదాని మీరూ గోచి పెట్టుకుని ఆయనలా తిరిగితే మీరు రమణమహర్షి అవడం సాధ్యంకాదు. భగవాన్ రమణులూ.. ధ్యానంలో ఉండగా... ఆయన తొడలకింద తేళ్ళూ, జెర్రులూ పట్టుకొని తొడలు కొరుక్కుతినేసి నెత్తురు కాల్వలై ప్రవహించినా... ఆయనకు శరీరమునందు స్మృతి లేదు. ఆయనలా గోచీ పెట్టుకోగలవేమో... ఆయనలా... నువ్వు ఆ స్థితిలో నిలబడి పోయి బాహ్యము నుంచి విడిపడిపోవడం నీకు సాధ్యమవుతుందా ?

జ్ఞానిని అనుకరించవద్దూ... జ్ఞానిగా అయిన తరువాత, నీవు జ్ఞానివి కాగలిగితే... నీ స్థితి నీ కొస్తుందప్పుడు, నీవు జ్ఞానివైపోయినట్టూ...

రమణులు ఎలా ఉంటారో, రామకృష్ణ పరమహంస ఎలాఉంటారో, ఒక చంద్రశేఖర సరస్వతి ఎలా ఉంటారో, ఒక చంద్రశేఖర భారతి ఎలా ఉంటారో అలా ఉండే ప్రయత్నం నీవు చేయకూడదు. అది సాధ్యమయ్యే విషయం కాదు.

చంద్రశేఖర భారతీ... పుష్పార్చన చేస్తూ... చేస్తూ... సమాధిలోకి వెళ్ళిపోయే వారు. వెళ్ళిపోతే బిందెలతో నీళ్ళు తెచ్చి ఆయనమీద పోసేసేవాళ్ళు. ఆయనకు బాహ్య స్మృతి ఉండేది కాదు. ఒళ్ళుతుడిచేసి బట్టలాగేసి, చుట్టేసేవారు. అలాగే ఉండేవారు. కొన్ని రోజులు అదే సమాధి స్థితిలో ఉండేవారు.

ఏదీ అలా నేను కూడా నటిస్తానండీ అంటే కుదిరే విషయమా ! అది సాధ్యం కాదు. జ్ఞానిని అనుకరించ రాదూ అనుకరించే ప్రయత్నమూ చేయ్యకూడదు. లేదా జ్ఞానిని అనుకరించలేవు. అజ్ఞానినీ... అనుకరించరాదు.

జ్ఞానీ సంధ్యావందనం చేయకపోవచ్చూ, జ్ఞానీ బట్టకట్టకపోవచ్చు, ఒక అజ్ఞానీ బట్ట కట్టకపోవచ్చూ, తండ్రికి తద్దినం పెట్టకపోవచ్చూ, వాడు చేస్తున్నాడని నీవు చేయకూడదు. ఈ రెండిటికి మధ్యలో నీ పరిధి తెలుసుకొని నీవు ప్రవర్తిస్తే పైకి ఎక్కుతావు, ఈ ఎక్కేటటువంటి ప్రస్తానమునకు సాధన అని పేరు.

అజ్ఞానికి చూసి అలా చేయకుండా ఉండడం, జ్ఞానిని అనుకరించే ప్రయత్నం చేయకపోవడం, అజ్ఞానిచూసి వాడు బాగుపడాలని కోరుకొని, నీవు జ్ఞానం పొంద దానికి ప్రయత్నం చేయదానికి నిశ్చలమైన చిత్తంతో కర్మాచరణం చేసేటటువంటి ప్రక్రియకు సాధనా అని పేరు శాస్త్రంలో..! ●

# వాగ్దేవతలు

తెలుగు భాషలో వాగ్దేవతల యొక్క వర్ణమాల దాని అంతర్నిర్మాణం :

'అ నుండి అః' వరకు ఉన్న 16 అక్షరాల విభాగాన్ని "చంద్ర ఖండం" అంటారు. ఈ చంద్రఖండంలోని అచ్చులైన 16 వర్ణాలకు అధిదేవత 'వశిని' అంటే వశపరచుకొనే శక్తి కలది అర్థం.

'క' నుండి 'భ'వరకు ఉన్న 24 అక్షరాల విభాగాన్ని 'సౌర ఖండం' అంటారు.

'మ' నుండి 'క్ష' వరకు ఉన్న 10 వర్ణాల విభాగాన్ని 'అగ్ని ఖండం' అంటారు ఈ బీజ శబ్దాలన్నీ జన్యు నిర్మాణాన్ని క్రోమోజోములను ప్రభావితం చేయగలుగు తాయి.

సౌర ఖండంలోని 'క' నుండి '' వరకు గల ఐదు అక్షరాల అధిదేవత 'కామేశ్వరి'. అంటే కోర్కెలను మేలుకొలిపేది అని అర్థం.

'చ' నుండి '' వరకు గల ఐదు వర్ణాలకు అధిదేవత 'మోదిని' అంటే సంతోషాన్ని వ్యక్తం చేసేది.

'ట'నుండి 'ణ' వరకు గల ఐదు అక్షరాల అధిదేవతా శక్తి 'విమల'. అంటే మలినాలను తొలగించే దేవత.

'త' నుండి 'న' వరకు గల ఐదు అక్షరాలకు అధిదేవత 'అరుణ' కరుణను మేలుకొలిపేదే అరుణ.

'ప' నుండి 'మ' అనే ఐదు అక్షరాలకు అధిదేవత 'జయని'. జయమును కలుగ చేయునది.

అలాగే అగ్ని ఖండంలోని 'య, ర, ల, వ' అనే అక్షరాలకు అధిష్టాన దేవత "సర్వేశ్వరి". శాశించే శక్తి కలది సర్వేశ్వరి.

ఆఖరులోని ఐదు అక్షరాలైన 'శ, ష, స, హ, క్ష' లకు అధిదేవత 'కౌలిని.'

ఈ అధిదేవతలనందరినీ 'వాగ్దేవతలు' అంటారు.

అయితే ఈ ఏడుగురే కాకుండా అన్ని వర్ణాలకు ప్రకృతిలో ఒక రూపం, ఒక దేవతాశక్తి ఉంది. ఎందుకంటే శబ్దం బ్రహ్మ నుండి ఉద్భవించింది. అంటే బ్రహ్మమే శబ్దము. ఆ బ్రహ్మమే నాదము.

మనం నిత్యజీవితంలో సంభాషించేటప్పుడు వెలువడే శబ్దాలు మనపై, ప్రకృతి పై ప్రభావం చూపుతాయి. అదే మంత్రాలు, వేదం అయితే ఇంకా లోతుగా ప్రభావం చూపుతుంది. భూమి మీద పుట్టిన ప్రతి జీవి ఈ శబ్దాల్ని ఉచ్చరించి అమ్మవార్లను అర్చిస్తున్నాయి.

కాబట్టి మనం స్తోత్రం చదువుతున్నా, వేద మంత్రాలు, సూక్తులు వింటున్నా మనం ఈ విషయం స్ఫురణలో ఉంచుకుంటే అద్భుతాలను చూడవచ్చు.

మనం చదివే స్తోత్రం ఎక్కడో వున్న దేవుడిని/దేవతను ఉద్దేశించి కాదు, మనం చదివే స్తోత్రమే ఆ దేవత. మనం చేసే శబ్దమే ఆ దేవత. మన అంతః చ్చేతనలో ఉండి పలికిస్తున్న శక్తియే మన ఉపాస్య దేవత. ఆ శబ్దం వలన పుట్టిన నాదం దేవత. ఎంత అద్భుతం. ఇది సనాతన ధర్మం. ఇది మనకు మాత్రమే పరిమితమైన అపూర్వ సిద్ధాంతం. ●

---

భారతదేశమునుండి వచ్చినవారు కాబట్టి ప్రాచీన సంస్కృతి బాగుగ ఎఱిగియుందురని భావించితిని. త్రివేది అను పేరు వినగనే మూడు వేదములన్నీ మీకు కంఠస్థములై యుండునని తలంచితిని. తీరా విచారించుసరికి భారతీయ వేదాంతవ్మాయమందు మీకేమాత్రము పరిచయముగాని, అనుభవముగాని ఉన్నట్లు కనిపించలేదు.

మహాశయా! ఒక్కమాట వినుడు. జీవించి యున్నపుడు మానవుడు అనుభవించు భోగభాగ్యములుగాని, ప్రాపంచిక విలాసములు గాని, ఐశ్వర్యములు గాని గొప్పకావు. మరణించిన వెనుక తానెట్టి స్థితిని బొందునో, తనయొక్క స్వరూపము వాస్తవముగ నెట్టిదో, దానిని తెలిసి కొనుటయే గొప్పవిషయము. తాను మరణించువాడు కాదనియు, భౌతిక స్వరూపముతోగాని, నామరూపాత్మకమగు దృశ్యముతో గాని తన కేలాంటి సంబంధము లేదనియు, తాను నిత్య శుద్ధ బుద్ధ ముక్తమగు ఆత్మస్వరూపమని యెరుగుటలోనే మానవుని మానవత్వము ఇమిడి యున్నది. మానవుడు జీవించునది అట్టి ఆత్మవిజ్ఞానము తెలిసికొనుట కొరకే. ఇట్టి స్వరూపానుభూతిని బడయుటకొఱకే అయియున్నది. కావున మీరు ఏ యుద్యోగమును చేసినను, ఏ రంగమున పనిచేసినను, మిమ్ములను మీరు తెలిసికొనుట చాల ఆవశ్యకము. తాను నాశరహితమగు ఆత్మయని ఏక్షణమున మానవుడు తెలిసికొనునో, ఆ క్షణముననే తన జన్మ సార్థకమైనదని యతడు తలంపవలెను. జీవితలక్ష్యమగు ఆత్మసాక్షాత్కారమును మనుజుడు ఎంత శీఘ్రముగా బడయగల్గునో అంతధన్యుడు కాగలడు. కాబట్టి మీ లౌకికజీవనముతో బాటు పారమార్థిక విజ్ఞానమును గూడ అభివృద్ధి పరచుకొనుడు. మీ పూర్వీకులగు మహర్షులయొక్క పవిత్రరక్తము మీలో ప్రవహించుచున్నది. ఈసత్యమును మీరు ఏనాటికీ మఱువకుడు. మీరు మహర్షుల యొక్క సంతానమను విషయమును ఎన్నడును విస్మరింపకుడు!

మాక్స్‌ముల్లరు యొక్క ఆ గంభీరవిజ్ఞాన పరిపూర్ణములగు వాక్యములను వినగనే భారతవిద్యార్థియొక్క హృదయమునందు ఆధ్యాతికస్పందనము మెఱపువలె ఒక్క పర్యాయ మావిర్భవించెను. అతడు తన భావిజీవితమునుగూర్చి తీవ్రముగ పర్యాలోచింపదొడగెను. ఋషివర్యుని వాక్యములచే అతనికి కనువిప్పు కలిగెను. అప్పటి నుండియు అతడు దైవదృష్టిని చక్కగ అలవఱచుకొని జీవితమును సద్వినియోగపరచుకొనెను.

**నీతి:– అశాశ్వతపదార్థములకై జీవితమును ధారబోయక శాశ్వత పరమాత్మకొఱకే యత్నించి జీవితమును సార్థకమొనర్చుకొనవలెను.**



వివిధ కులాలవారు పోట్లాడుకోవడం వల్ల ప్రయోజనం లేదు. దానివల్ల మేలు కలుగదు. కీడే ఎక్కువ కలుగుతుంది. అది మనల్ని ఇంకా దుర్బలులను చేసి అధోగతి పాలు చేస్తుంది.

\- స్వామి వివేకానంద



# జీ.వి. రావ్ పేజీ

(గోటేటి వేంకటేశ్వరరావు)

ఈ మధ్యకాలంలో భారతదేశమంతటా కులాల చర్చలు, ఊరేగింపులు, కుల రాజకీయాలు ఎక్కువగా వినిపిస్తోంది. రాజస్థాన్లో ఒక వారం రోజులు బస్సులు, కార్లు కాల్చివేసి భీభత్సం సృష్టించారు. అలాగే మొన్న అస్సాంలో ఈవిధంగా ప్రవర్తించారు. భారతదేశపు భారతజాతిని నిర్మించడానికి మొట్టమొదట చేయవలసి నది. ఈ కుల సమ్మేళనమే. అందరి హిందువులను ఒకే త్రాటిపైకి తేవాలి. కులాలను సమష్ఠితిలోనికి తీసుకురావడానికి భారతీయ సంస్కృతిని అలవరచుకోవడమొకటే మార్గం. మనదేశ పారమార్థిక వ్యావహారిక విద్యయావత్తు మన చేతుల్లో పెట్టుకొని.. జాతీయ పద్ధతుల్ని అనుసరించి, జాతీయ నాయకులను ఉత్తముల చరితలును (వారే కులానికి చెందినవారయినా సరే) మనం చదవాలి. మన విద్యలో ఎంతో గొప్పతనం వుంది. మనం ప్రప్రథమంగా చేసే విరాట్పుజ అంటే సర్వప్రాణులను అర్చించడం. మనచుట్టూ వున్న నదులను, జంతువులను మనం దేవతలుగా పూజిస్తాం. గ్రామదేవతలను పూజిస్తున్నాం. బడుగు ప్రజలను దేవతలుగా పూజించి వారికి అన్నదానాలు, వస్త్రదానాలు చేస్తున్నాం. కాబట్టి ముందు మనం మన మతం గొప్ప తనాన్ని అంగీకరించాలి. తరువాత ఎవరి కులం వారికి వారి మర్యాదలిస్తూ సమానత్వా నికి ప్రయత్నించండి. దేశంలో రెండే కులాలు అవి డబ్బులున్నవాడు లేనివాడు (లేక) మంచివాడు లేదా చెడ్డవాడు. పాశ్చాత్య విద్యను, కమ్యూనిస్టు సిద్ధాంతాల చదువును వంట పట్టించుకొని పూర్తిగా నిషేధరూపమైన విద్యను అలవాటు చేసుకోకూడదు. ఈ కాలం పిల్లలు విద్యలో నేర్చుకునే మొదటి విషయం తన తండ్రి బుద్ధిహీనుడని, తాత వెర్రివాడని, గురువులకు ఏమి తెలియదని, నాల్గవ విషయం దైవం లేదని, మన మత గ్రంథాలు కథలు, అబద్ధాలని అంతే. పదహారేళ్ళ వయస్సు వచ్చేసరికి అతడికి అన్ని తెలుసనుకుంటూ ఎముకలు లేని, (హృదయం లేని) పెద్ద నిషేధాల మూర్తిగా తయారవుతున్నాడు. దాని ఫలితమేమంటే ఇదే విద్యను స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలుగా నేర్చుకుంటూ సహజ శక్తి కల పురుషుడిని ఒక్కడినైనా మనం సృష్టించలేకపోయాము. విద్య అంటే కేవలం మీ మెదడులోకి చొప్పించబడిన సమాచార రాశిగా వుండకూడదు, అది జీవితకాలమంతా వున్నా జీర్ణింపబడదు. మనకు కావలసిన విద్య చైతన్యప్రదమైనది, పురుష నిర్మాణకుశలమైనది, శీల నిర్మాణ సమర్థం అయిన భావాలను జీర్ణం చేసుకోగలదే కావాలి. మంచి గంధం చెక్కలను మోసే గాడిదకు ఆ మంచి గంధం చెక్కల బరువే తెలుసుకాని ఆ గంధపు చెక్కల సువాసన విలువ తెలియదు. అలాగే మనం కూడా మన పవిత్ర గ్రంథాలయిన భగవద్గీత, భారతం, రామాయణం, వేదాలు, ఉపనిషత్తులు, ఉత్తమ సిద్ధపురుషులు, మహాఋషులు, నీతికథలు వీటిలో మనదేశ పారమార్థిక, వ్యావహారిక విద్యయావత్తు వుంది. ఇంతటి విద్యను మన చేతుల్లో పెట్టుకొని మనం గాడిదలుగా వుండడం ఆశ్చర్యం. ఇది చాలా పెద్ద ప్రణాళికే చాలా పెద్ద ఉద్యమమే! సందేహం లేదు. ఇది ఎన్నడైనా ఆచరణలోనికి వస్తుందో రాదో నాకు తెలియదు, కానీ మనం ఈ పనిని ప్రారంభించాలి.

* * *

కలకత్తా నగరంలో ఇస్లాం మతమునకు చెందిన కొంతమంది బంద్ జరిపి, అల్లర్లు జరిపి ప్రభుత్వ బస్సులను, ప్రైవేట్ కార్లను అగ్నికి ఆహుతి చేసి, పోలీసులపైకి రాళ్ల వర్షం కురిపించి కొన్ని గంటల పాటు కలకత్తా నగరాన్ని స్తంభింపచేశారు. ఆఖరికి మిలటరీ జోక్యం చేసుకోవలసి వచ్చింది. ఇంతకీ వీరికి మైనారిటీ కమ్యూనిటి అని పేరు. మెజారిటీ కమ్యూనిటీగా పేరుగాంచిన హిందువులు రాముడిని తాగుబ్రోతని, అసలు రాముడనేవాడు లేదని, రామాయణం ఓ కథ అంటే మనం చేతకానివాళ్ళుగా ఉండిపోయాం. అంటే మనం కూడా రాళ్లేసి కార్లు, బస్సులు ధ్వంసం చెయ్యాలని కాదు, కనీసం ఒకరోజు నిరాహార దీక్ష దేశమంతా చేసి వుండవచ్చు. మనం మనదేశంలో మన ఉనికిని కోల్పోతున్నాం. ముస్లిములలో నాస్తికులనేవారు లేరు. వారి దేవుడి గురించి ఎవరైనా మాట్లాడితే రక్తం ఏరులై పారుతుంది. మరి మనమో దేవుడు లేడని చెప్పడం మనకొక ఫ్యాషన్, దేశంలోని ఒక్క రాజకీయ నాయకుడైనా ద్రావిడ నాయకు లకు జవాబు చెప్పగలిగారా, వారు ప్రతీరోజు ప్రెస్ కాన్ఫరెన్సులు పెట్టి మరీ తిడుతున్నారే, వారికి జవాబు చెప్పగలిగామా? దీనివల్ల మనకు బోధపడేదేమంటే రాజకీయ నాయకులకు హిందూ మతం పట్ల చులకనభావం ఎక్కువ. అందుకే మన దేశంలో తీవ్రవాదం పెరిగిపోయింది. వారు అనుకొన్నప్పుడు అనుకున్నచోట విచ్చలవిడిగా, ధైర్యంగా, భయం లేకుండా బాంబులు పెడుతున్నారు. ఇంతవరకూ ఒక కేసులో కూడా వారికి శిక్షపడలేదు? ఎం.ఎఫ్. హుసేన్ మన దేవతలను నగ్నంగా చిత్రీకరిస్తే ఎక్కడో చిల్లర మల్లరగా జరిగిన సంఘటనలను పెద్దదిచేసి హిందువులను తీవ్రవాదులుగా సృష్టించారు. ఇంతవరకు ఎక్కడైనా హిందువులు ఎక్కడైనా బాంబులు పెట్టడం కాని, ఫత్వాలు జారీ చెయ్యడం కాని చేసారా? మనం ఉండేది హిందువులు మెజారిటీగా వుండే దేశం. వారి దేవుళ్ళను అనాగరికంగా చిత్రించడం తప్పని ఒక్కరైనా అన్నారా? లేదే! మన నాయకులే సరిలేనపుడు మనం వారినని ప్రయోజనం లేదు. ప్రతివారు ఎవరో వస్తారని, ఏదో చేస్తారని ఎదురుచూచే బదులు ప్రజలే ఎవూరికాపూరు లేదా ఏ వీధికా వీధి పదిమందైనా కలిసి, ధర్నాలు, బంద్లు మన సంస్కృతి కాదు. "కాబట్టి శాంతియుతంగా గాంధీ మార్గంలో మనయొక్క అసంతృప్తిని తెలియబరిస్తే బాగుంటుంది. మొదట పదిమందిగా తరువాత వందలుగా, వేలగా ఇలా ఉద్యమాలు ప్రారంభం అయితే పాలకులు మన దారికి వస్తారు. ప్రజల మాట వింటారు. అన్నిటికి మనం భగవద్గీతను మార్గదర్శకంగా తీసుకుంటామో లేదో కాని దేవుడే అంతా చూసుకుంటాడులే అని చెపుతూ ఈ క్రింది శ్లోకాన్ని మాత్రం పిల్లా పాప పెద్దాచిన్నా అందరూ వల్లెవేస్తూ వుంటాం. ఆ శ్లోకం ఏమిటో తెలుసా?

> **"యదా యదాహి ధర్మస్య గ్లాని ర్భవతి భారత**
> **అభ్యుత్థాన మధర్మస్య తదాత్మానం సృజామ్యహం:**
> **పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతాం**
> **ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే"**

(ధర్మానికి హాని, అధర్మానికి వృద్ధి కలిగినపుడంతా నేను పుడుతూంటాను. సాధువులను రక్షించడం కోసం, దుష్టులను సంహరించడం కోసం, ధర్మాన్ని సంస్థాపించడం కోసం నేను ప్రతియుగంలో పుడుతూ ఉంటాను.) ●

అతులిత పుష్ప పల్లవ ఫలాన్విత
భూరుహ భూరివల్లరీ
- మన మాతృభాష ఔన్నత్యం అభివ్యక్తీకరించడం,
ప్రతి ఉషస్సున లేవగానే
పాఠకులపై భారం వేయరాదని,
ఆరాధించడమనే తపనం, తపస్సు!
అర్ధ, వృద్ధ భారాన్ని మోస్తూనే




**334 నెలలుగా**
**334 సంచికలను**

శ్రీ వేంకటేశ చరణౌ శరణం ప్రపద్యే।

# ప్రముఖాంధ్ర

- వెలువరించ కలిగిదందంటే ఏడుకొండల ఱేడు కృప! వాగ్దేవి యిచ్చిన శక్తి!

'ప్రముఖాంధ్ర' వెబ్ ఎడిషన్ చూచినవారు
పాత పత్రికలను చూచినవారూ 'ప్రముఖాంధ్ర' కోరుతున్నారు.
కోరినవారందరికీ పంపాలనే ఉన్నది.
ధనసంపత్తి కలవారూ, మన సంపత్తి కలవారూ
ప్రముఖాంధ్ర నిధికి యధోచితంగా సహకరించండి.
రు.25000లు మించి పంపించిన ప్రదాతల పేర్లను
వారి ఫోటోలతో ప్రచురిస్తాం.
(ఉడతా భక్తిగా చిన్న విరాళములనూ పంపవచ్చు)



గోటేటి శ్రీరామారావు
స్థాపక సంపాదకుడు


చిరునామా:
16 (64), Thambiah Reddy Road, West Mambalam, Chennai - 600 033.
Phone : 91-44-24742091, 91-44-23716322, 91-44-24894145 - Tele Fax : 91-44-23716322
www.pramukhandhra.org/E.mail : pramukhandhra95@gmail.com

Registered with Registrar of Newspapers for India RNI No. 67369/97
**October 2022**

